మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర సంపుటి : 08 సంచిక : 172 శుక్రవారం 19 - 12 - 2025 పేజీలు: 8 వెల: 4

## పోలీసుల విస్తృత వాహన తనిఖీలు.



3లో..

# పాఠశాలలను సందర్శించిన డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర

- డైరెక్టర్ నగరూరుకు ఘనసన్మానం





(మన గళం,కర్నూలు విద్య) : ఏ.పీ.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర నగరంలోని స్థానిక ఎథినా,ఇడిపై పాఠశాలలను సందర్శించారు. గురువారం చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు,విద్యార్థులకు అందుబాటులో ఉన్నసదుపాయాలను ఆయన పరిశీలించారు. ఆయా పాఠశాలలను సందర్శించిన డైరెక్టర్ నగరూరు రాఘవేంద్రకు సంబంధిత యాజమాన్య ప్రతినిధులు,విద్యార్థులు ఘన 2 లో..

## రష్యా సైన్యంలో 202 మంది భారతీయులు చేరిక

- 26 మంది మృతి, 7 మంది గల్లంతు
- రాజ్యసభలో కేంద్రం వెల్లడి
- 119 మందిని స్వదేశానికి రప్పించిన ప్రభుత్వం



న్యూఢిల్లీ, డిసెంబర్ 18 ,మనగళం, 2022 నుంచి ఇప్పటివరకు రష్యా సైన్యంలో మొత్తం 202 మంది భారతీయులు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వారిలో 26 మంది యుద్ధంలో మరణించగా, మరో ఏడుగురు గల్లంతైనట్లు రాజ్యసభకు తెలిపింది. ఈ 2 లో..

## ఉత్తరప్రదేశ్‌లో దట్టమైన పొగమంచు: ఐఎండీ రెడ్ వార్నింగ్



- పలు రాష్ట్రాల్లో కొనసాగనున్న పొగమంచు పరిస్థితులు
- పశ్చిమ మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో చలి తీవ్రత
- జమ్మూ - కాశ్మీర్, లద్దాఖ్‌లో వర్షం, హిమపాతం అవకాశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 18 మనగళం : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో దట్టమైన నుంచి అతి దట్టమైన పొగమంచు కారణంగా భారత వాతావరణ శాఖ (ఐఎండీ) రెడ్ వార్నింగ్ జారీ చేసింది. ఈ పరిస్థితులు ఈ 2 లో..

## ఓమన్ ఆర్డర్ (ఫస్ట్ క్లాస్) పురస్కారం అందుకున్న ప్రధాని మోదీ

- సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్‌కు కృతజ్ఞతలు తెలిపిన ప్రధాని
- భారత్ ఓమన్ మధ్య స్నేహం, విశ్వాసానికి ప్రతీకగా గౌరవం
- భారత ప్రజలు, పూర్వీకులకు అంకితం



మస్కట్, డిసెంబర్ 18, మనగళం,: ప్రధాని నరేంద్ర మోదీకి ఓమన్ ప్రభుత్వం అత్యున్నత గౌరవాల్లో ఒకటైన 'ఆర్డర్ ఆఫ్ ఓమన్ 2 లో..

## ఐబొమ్మ నిర్వాహకుడు రవి విచారణలో సంచలన నిజాలు




2 లో..

## సీఎం చంద్రబాబుకు అవార్డు.. ఏపీకి గర్వకారణం

- మంత్రి టీజీ భరత్



మనగళం, కర్నూలు సిటీ : సీఎం నారా చంద్రబాబు నాయుడుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు రావడం చాలా 2 లో..

## నంద్యాల జిల్లాకు భారీగా బీఎస్ఎన్ఎల్ టవర్లు

- ఒకేసారి 20 మంజూరు చేయించిన ఎంపీ బైరెడ్డి శబరి
- వెల్లువెత్తుతున్న అభినందనలు




మనగళం, నంద్యాల : ఎట్టకేలకు నంద్యాల జిల్లాలో బీఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ సమస్యలు తీరనున్నాయి. నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి నంద్యాల జిల్లాకు భారీగా బీఎస్ఎన్ఎల్ ( కేంద్ర ప్రభుత్వ రంగ టెలికామ్ సంస్థ) టవర్లు మంజూరు చేయించారు. ఒకేసారి ఏకంగా 20 టవర్లు మంజూరు చేయించడంతో ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. నంద్యాల జిల్లా ప్రజల సెల్ ఫోన్ సిగ్నల్ వ్యవస్థను మెరుగు పరిచి వారి సమస్య పరిష్కరించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.... కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి జ్యోతి రాధిత్య సింధియాను కోరడంతో స్పందించిన ఆయన ఒకే సారి నంద్యాల జిల్లాకు 20 బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు ప్రకటించి అందరిని ఆశ్చర్య పరిచారు. దీంతో ఎంపీ బైరెడ్డితోపాటు కేంద్ర మంత్రికి నంద్యాల జిల్లా ప్రజలు అభినందనలు తెలుపుకున్నారు. నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి సెల్ టవర్లు మంజూరు వివరాలు ఇలా ఉన్నాయి. బనగానపల్లె మండలం చెర్లోకొత్తూరుకు 4జీ కవరేజ్, బనగానపల్లె మండలం, జ్వాలాపురంకు 4జీ కవరేజ్, బనగానపల్లె మండలం నిలువుగొండ్లకు 4జీ కవరేజ్, బనగానపల్లె మండలం, తమ్మడపల్లెకు, కల్లూరు మండలం, యాపర్లపాడుకు, కొత్తపల్లె మండలం, ఎర్రమఠంకు, మిడ్తూరు మండలం, దేవనూరు కు 4జీ కవరేజ్ టవర్లు, మిడ్తూరు మండలం, జలకనూరుకు 4జీ కవరేజ్, మిడ్తూరు మండలం, రోళ్లపాడుకు 4జీ కవరేజ్, ఓర్వకల్లు మండలం, కేతవరంకు, 4జీ కవరేజ్, ఓర్వకల్లు మండలం, కొమరోల్ కు 4జీ కవరేజ్, ఓర్వకల్లు మండలం, ఎన్ కొంతలపాడుకు 4జీ కవరేజ్ టవర్లు మంజూరు అయ్యాయి. అవుకు మండలం, సంగపట్నంకు 4జీ కవరేజ్, మునిమడుగుకు 4జీ కవరేజ్, నేరేడుచెర్లకు 4జీ కవరేజ్, ఎస్ నల్లబల్లె, 4జీ కవరేజ్, 2 లో..

# సీఎం చంద్రబాబుకు అవార్డు.. ఏపీకి గర్వకారణం

సంతోషంగా ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. సీఎంకు అవార్డు రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. 'దార్శనికత విశ్వాసాన్ని సృష్టిస్తుంది, విశ్వాసం పెట్టుబడులను ఆకర్షిస్తుంది, పెట్టుబడి ఉద్యోగాలను సృష్టిస్తుంది' అని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కి ఇది గర్వకారణమైన క్షణం అన్నారు. సీఎం చంద్రబాబు బలమైన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకెళు _ందన్నారు.

# నంద్యాల జిల్లాకు భారీగా బీఎస్ఎన్ఎల్ టవర్లు

ఎస్. రంగాపురంకు, సంజామల మండలం, నట్ల కొత్తూరుకు 4జీ కవరేజ్, ఉయ్యాలవాడ మండలం వెల్దాం కు, వెలుగోడు మండలం, గట్టుతండాకు 4జీ కవరేజ్ బీ ఎస్ ఎన్ ఎల్ కొత్త టవర్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మంజూరు చేయించారు. ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం యొక్క అచంచలమైన నిబద్ధతను కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాధిత్య సింధియా అనుచరించి మంజూరు చేసినందుకు, తన నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం ప్రజల సెల్ ఫోన్ సిగ్నల్ కష్టాల పరిష్కారం కోసం ప్రత్యేకంగా కృషి చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, పెరుమాళ్ళ విజయకుమార్, మధు, చిట్టిబోయిన శ్రీనివాసయాదవ్ లు ధన్యవాదములు తెలిపారు. భారత దేశంలో ఒకే సారి, ఒక పార్లమెంట్ కు 20 బి ఎస్ ఎన్ ఎల్ టవర్లు మంజూరు కావడం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పని విధానానికి నిదర్శనమని నంద్యాల జిల్లా ప్రజలు అభినందనలు వెల్లివెత్తుతున్నాయి.

# పాఠశాలలను సందర్శించిన డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర

స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేసి,శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సుమన్ టీవీ వైస్ ప్రెసిడెంట్ మధుసూదన్ రావు,భాజపా నేత రామక్రిష్ణ తదితరులు ఉన్నారు.







# రష్యా సైన్యంలో 202 మంది భారతీయులు చేరిక

విషయాన్ని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే, కాంగ్రెస్ ఎంపీ రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలా అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వివరించారు.

భారత్ చేపట్టిన దౌత్యపరమైన చర్యల ఫలితంగా ఇప్పటివరకు 119 మంది భారతీయులను రష్యా సైన్యం నుంచి విడుదల చేయించి స్వదేశానికి తీసుకొచ్చినట్లు మంత్రి తెలిపారు. ఇంకా సుమారు 50 మంది భారతీయులు విడుదల కోసం ఎదురుచూస్తున్నారని, వారి భద్రత, సంక్షేమం, వీలైనంత త్వరగా భారత్‌కు రప్పించేందుకు రష్యా అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగుతున్నాయని చెప్పారు.

యుద్ధంలో మరణించిన 26 మందిలో 10 మంది మృతదేహాలను భారత్‌కు తరలించినట్లు ప్రభుత్వం ధృవీకరించింది. మరో ఇద్దరి అంత్యక్రియలు భారత రాయబార కార్యాలయం సహకారంతో రష్యాలోనే స్థానికంగా నిర్వహించినట్లు తెలిపింది. మరణించిన లేదా గల్లంతైన వారిలో కొందరిని గుర్తించేందుకు 18 మంది భారతీయుల కుటుంబ సభ్యుల డీఎన్ఏ నమూనాలను రష్యా అధికారులతో పంచుకున్నామని మంత్రి వివరించారు.

రష్యాలోని భారత రాయబార కార్యాలయం విడుదలైన భారతీయులకు ప్రయాణ పత్రాలు, విమాన టిక్కెట్లు, ఇతర అవసరమైన లాజిస్టికల్ సహాయం అందిస్తోందని కేంద్రం పేర్కొంది. ఈ అంశాన్ని ఇరు దేశాల నేతలు, మంత్రులు, ఉన్నతాధికారుల మధ్య జరిగిన పలు సమావేశాల్లో ప్రస్తావించినట్లు తెలిపింది. మిగిలిన భారతీయులందరినీ సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చే వరకు తమ ప్రయత్నాలు కొనసాగుతాయని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు హామీ ఇచ్చింది.

# ఉత్తరప్రదేశ్‌లో దట్టమైన పొగమంచు: ఐఎండీ రెడ్ వార్నింగ్

రోజు తీవ్రంగా ఉండనున్నాయని ఐఎండీ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రహదారి, రైలు, విమాన ప్రయాణాల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించింది. అదే విధంగా హిమాచల్ ప్రదేశ్, బీహార్, జార?ండ్, ఒడిశా రాష్ట్రాల్లో శనివారం వరకు తెల్లవారుజామున పొగమంచు పరిస్థితులు కొనసాగనున్నాయని ఐఎండీ తెలిపింది. పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో వచ్చే 2 నుంచి 3 రోజులు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం పశ్చిమ మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రాంతాల్లో రేపటివరకు చలిగాలి తీవ్రత (కోల్డ్ వేవ్) కొనసాగే అవకాశం ఉంది. చలి ప్రభావంతో ప్రజలు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఇక జమ్మూ - కాశ్మీర్, లద్దాఖ్ ప్రాంతాల్లో ఈ నెల 23వ తేదీ వరకు తేలికపాటి వర్షం, మంచు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. మరోవైపు గుజరాత్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు వచ్చే రెండు రోజుల్లో 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. పొగమంచు, చలి ప్రభావంతో వాహనదారులు, రైతులు, సాధారణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఓమన్ ఆర్డర్ (ఫస్ట్ క్లాస్) పురస్కారం అందుకున్న ప్రధాని మోదీ



(ఫస్ట్ క్లాస్)' పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఓమన్ సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్‌కు, ఓమన్ ప్రభుత్వం మరియు ప్రజలకు ప్రధాని మోదీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవం భారత్%-%ఓమన్ ప్రజల మధ్య ఉన్న స్నేహం, విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. శతాబ్దాలుగా భారత్, ఓమన్ మధ్య గాఢమైన సంబంధాలు కొనసాగుతున్నాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. సముద్ర మార్గాల ద్వారా వాణిజ్యం, సాంస్కృతిక పరస్పర మార్పిడితో రెండు దేశాల ప్రజలు ఒకరితో ఒకరు బలమైన అనుబంధాన్ని ఏర్పరచుకున్నారని అన్నారు. అరేబియన్ సముద్రం ఇరు దేశాల మధ్య దృఢమైన వారధిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ గౌరవాన్ని భారత ప్రజలకు అంకితం చేస్తున్నానని ప్రధాని మోదీ ప్రకటించారు. అలాగే మండ్వీ నుంచి మస్కట్ వరకు ప్రయాణించి, భారత్ - ఓమన్ సంబంధాలకు పునాదులు వేసిన పూర్వీకులకు కూడా ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నానని చెప్పారు. తరతరాలుగా సముద్రయానం చేస్తూ ఇరు దేశాల అభివృద్ధికి దోహదపడ్డ నావికులకు కూడా ఈ గౌరవం చెందుతుందని పేర్కొన్నారు. భారత్ ఓమన్ మధ్య స్నేహబంధం భవిష్యత్తులో మరింత బలపడుతుందని, వాణిజ్యం, సంస్కృతి, ప్రజల మధ్య సంబంధాలు కొత్త దశకు చేరుకుంటాయని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం రెండు దేశాల మధ్య శాశ్వత స్నేహానికి మరో గుర్తుగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

# ఐబొమ్మ నిర్వాహకుడు రవి విచారణలో సంచలన నిజాలు

హైదరాబాద్, డిసెంబర్ 18 ,మనగళం,:: ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు రవి కేసు విచారణలో రోజుకో సంచలన విషయం వెలుగులోకి వస్తోంది. సైబర్ క్రైమ్ పోలీసుల విచారణలో రవి తన పైరసీ వ్యాపారానికి సంబంధించిన కీలక వివరాలను వెల్లడించినట్లు అధికారులు తెలిపారు. కొత్త సినిమాల పైరసీ ప్రింట్లను టెలిగ్రామ్ ఛానళ్ల ద్వారా విక్రయిస్తూ అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారం చేసినట్లు అతడు ఒప్పుకున్నాడు.

సాధారణ థియేటర్ ప్రింట్లకే పరిమితం కాకుండా, ఏకంగా క్యాబ్ నెట్‌వర్క్, శాటిలైట్ లింక్‌లను హ్యాక్ చేసి సినిమాలను హెచ్‌డీ ఫార్మాట్‌లో రికార్డు చేసినట్లు రవి తెలిపినట్లు సమాచారం. ఈ విధంగా పొందిన పైరసీ కంటెంట్‌ను విక్రయించేందుకు 'హెచ్‌డీ హబ్' పేరుతో ప్రత్యేక టెలిగ్రామ్ ఛానల్‌ను నిర్వహించినట్లు వెల్లడించాడు. ఆ ఛానల్‌లో పైరసీ లింకులు అప్‌లోడ్ చేసి, ఒక్కో లింక్‌కు 100 నుంచి 300 డాలర్ల వరకు వసూలు చేసినట్లు విచారణలో తేలింది.

ముఖ్యంగా 'హిట్-3', 'కిష్కిందపురి' వంటి తాజా సినిమాలను శాటిలైట్ లింక్ ద్వారా పైరసీ చేసినట్లు రవి అంగీకరించినట్టు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో మరెవరి పాత్ర ఉందన్న కోణంలోనూ విచారణ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. పైరసీ ద్వారా వచ్చిన ఆదాయ మార్గాలు, లావాదేవీలపై సైతం ఆరా తీస్తున్నట్లు సమాచారం.

ఈ నేపథ్యంలో మూడు వేర్వేరు కేసుల్లో విచారణ నిమిత్తం నాంపల్లి కోర్టు ఇమ్మడి రవికి 12 రోజుల పోలీస్ కస్టడీకి అనుమతి ఇచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు గురువారం సైబర్ క్రైమ్ పోలీసులు చంచల్‌గూడ జైలు నుంచి అతడిని అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు. సినిమా పరిశ్రమను కుదిపేస్తున్న ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు.

# యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్న పోలీసులు





మనగళం, కర్నూలు క్రైం : కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. ఈవ్ టీజింగ్ ను అరికట్టడం కోసం ప్రతి రోజు 36 ఈవ్ టీజింగ్ బీట్స్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈవ్ టీజింగ్ , ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని, కనీసం 112, 100 నంబర్లకు డయల్ చేయాలని విద్యార్థిని, విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. అదేవిధంగా ఆయా పోలీసుస్టేషన్ల పరిధులలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ పాల్పడే వారి పై నిఘా ఉంచి ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు కౌన్సిలింగ్ చేస్తున్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి






మనగళం, కర్నూలు సిటీ : మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీ క్యాంప్ ఎంసీహెచ్ స్కూల్ హెచ్ఎం మురళీ సూచించారు. దొంగ బాబాలు,సాధుల మోసాలపై గురువారం మున్సిపల్ ఉన్నత పాఠశాల, ఎంసీహెచ్ స్కూల్ లో కర్నూలు జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు బి.సుధీర్ రాజు మ్యాజిక్ షో నిర్వహించారు.విద్యార్థులకు అర్థమయ్యేలా షోలో చూపించారు. మంత్రాలకు, తంత్రాలకు, తాయత్తులకు మోసపోవద్దని, సైన్స్ ను నమ్మాలని సూచించారు. నిత్యజీవితములో సైన్స్ మనకు ఆధారమని, శాస్త్రీయ దృక్పథము పెంపోందాలని, విద్యార్థులలో సైన్సు పట్ల అవగాహన పెరగాలని చెప్పారు. మంచి అలవాట్లు పెంచుకోవాలని, ఆరోగ్యమైన ఆహార పదార్థాలను తీసుకొని చక్కగా చదువుకోవాలని,మంచి పౌరులుగా తయారుకావాలని సూచించారు. జేవీవీ నాయకులు ఎస్ఎం జయరాజు, బాలయ్య, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వైద్య శిబిరం కరపత్రాలు ఆవిష్కరించిన మాజీ సీఎం వైయస్ జగన్



మన గళం కోడుమూరు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి బాటలో రాజకీయాల్లో అడుగుపెట్టిన కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి అభినందించారు. కంటికి చూపుకు భరోసా.. ప్రతి ఇంటికి వైద్యం అన్న నినాదంతో వైఎస్ జగన్ పుట్టిన రోజు కానుకగా డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఈ నెల 21వ తేదీన ప్రారంభించనున్న వినూత్న కార్యక్రమం పోస్టర్, కరపత్రాలను గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్ ఆవిష్కరించారు వారితో పాటు జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మరియు డాక్టర్ ఆదిమూలపు సతీష్ సేవా దృక్పథాన్ని పార్టీ అధినేత అభినందించారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత సహకారం అందించాలన్న గొప్ప మనసును మెచ్చుకున్నారు. ఇందుకు సహకరిస్తూ..అన్ని విధాల ప్రోత్సహిస్తున్న కుడా మాజీ చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త, పార్టీ ఎస్ఈసీ సభ్యుడు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డిని కూడా వైయస్ జగన్ మోహన్ రెడ్డి అభినందించారు 21వ తేదీ నుంచి కంటి వైద్యశిబిరాలు ప్రారంభం కోడుమూరు నియోజకవర్గంలో ఏడాదంతా కంటి వైద్య పరీక్షలు చేసేందుకు వైయస్ జగన్ పుట్టిన రోజు డిసెంబర్ 21న గూడూరు పట్టణ నందు వాసవి కళ్యాణ మండపంలో ప్రారంభిస్తున్నారు. ప్రతి గ్రామంలో కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అధినేత పుట్టినరోజును కేవలం వేడుకగా కాకుండా పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొచ్చే సేవగా మార్చడమే ఈ కార్యక్రమం ప్రత్యేకత. కోడుమూరు నియోజకవర్గంలో ఈ ఏడాది ప్రారంభమయ్యే ఈ కంటి వెలుగు కార్యక్రమం, వచ్చే ఏడాది జగనన్న పుట్టినరోజు నాటికి వేలాది మందికి చూపును తిరిగి అందించి. వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఆశాభావం వ్యక్తం చేశారు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ప్రోత్సాహంతో జగనన్న పుట్టిన రోజునే కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్న డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఆలోచనను కుడా మాజీ చైర్మన్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ప్రోత్సహించారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఏడాదంతా కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదిమూలపు సతీష్ నిర్ణయాన్ని అభినందించారు. ప్రతి గ్రామంలో ఈ శిబిరం ఏర్పాటు చేసి ప్రజలందరికీ దృష్టి లోపం లేకుండా వైద్యసేవలు అందించాలని గొప్ప సంకల్పంతో ముందుకు రావడం శుభపరిణామమని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు డిసెంబర్ 21న ముహూర్తం ఖరారు చేయడం నిజంగా పండుగనే అన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన ఆరోగ్యశ్రీ పథకం దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. ఈ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఆయన స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన డాక్టర్ ఆదిమూలపు సతీష్ కూడా తన వంతుగా ప్రజలకు సేవా చేయాలని నిర్ణయించుకోవడం గొప్ప విషయం అన్నారు. తాను స్వతహాగా కంటి వైద్యుడు కావడంతో తన నియోజకవర్గంలో ఎవరూ కూడా దృష్టిలోపంతో బాధపడకూడదని భావించాడు. ఇదే ఆలోచనను రాజకీయ గురువుగా సంతోషిస్తున్నానని, మేమిద్దం ఇలాంటి సేవా కార్యక్రమాలతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తామని, ఇలాంటి అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, డాక్టర్ ఆదిమూలపు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీసుల విస్తృత వాహన తనిఖీలు.

- చిన్న పిల్లల చేతుల్లో వాహనాలు.
- పోలీసులు హెచ్చరించిన, ప్రమాదాలకు గురవుతున్నా మైనర్లు.
- ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.



( ఆలూరు మనగళం ): ఆలూరు మండల కేంద్రంలో పోలీసులు గురువారం విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలనే లక్ష్యంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో ముఖ్యంగా చిన్న పిల్లలు (మైనర్లు) వాహనాలు నడుపుతూ పట్టుబడటం ఆందోళనకరంగా మారింది. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, తగిన వయసు రాకముందే ద్విచక్ర వాహనాలు నడుపుతున్న పలువురు మైనర్లను పోలీసులు గుర్తించి వారిపై ఫైన్లు విధించారు. ఈ సందర్భంగా పోలీసులు మైనర్లకు అవగాహన కల్పించారు. ఈ వయసులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఇది వారి ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరమని హెచ్చరించారు. అలాగే వాహనాలు నడపడానికి తగిన వయస్సు, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. మైనర్ డ్రైవింగ్ ఘటనలపై పోలీసులు మరింత కఠినంగా స్పందిస్తూ, పిల్లలకు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని, ప్రమాదం జరిగితే తల్లిదండ్రులపై కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు తమ పిల్లలపై పర్యవేక్షణ పెంచాలని పోలీసులు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ఈ తరహా తనిఖీలతో రోడ్డు భద్రత మరింత మెరుగుపడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ఉషాశివ డాన్సు అకాడమీ, మహబూబ్‌నగర్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన






మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (17.12.2025) ఉషాశివ డాన్సు అకాడమీ, మహబూబ్‌నగర్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకస్తుతి, శివతాండవం, నాగేంద్రహారాయ, శివస్తుతి తదితర గీతాలకు వైష్ణవి, కోమలి, సహస్ర, సంధ్య, స్నిగ్ధ, దీపిక, హేమంత్ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# పసిడి మళ్లీ పరుగులు.. వెండికీ రెక్కలు

హైదరాబాద్ , డిసెంబర్ 18 , మనగళం : దేశీయంగా, అంతర్జాతీయంగా బంగారానికి డిమాండ్ పెరగడంతో పసిడి ధరలు మరోసారి ఎగబాకాయి. డిసెంబర్ 18 ఉదయం ఢిల్లీ మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,34,670కు చేరింది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,23,460గా నమోదైంది. ఇటీవల కొద్ది రోజులుగా స్వల్ప ఒడిదుడుకులు కనిపించినా, మళ్లీ ధరలు పైకి కదలడం కొనుగోలుదారుల దృష్టిని ఆకర్షిస్తోంది. అమెరికా డాలర్ ఇండెక్స్ 2 నెలల కనిష్టానికి చేరుకోవడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం మరింత చౌకగా మారింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా కొనుగోళ్లు పెరిగి, గ్లోబల్ మార్కెట్‌లో పసిడి ధరలు రికార్డు స్థాయికి దగ్గరగా ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయంగా స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 4,321.06 డాలర్లుగా కొనసాగుతోంది. బంగారంతో పాటు వెండిలోనూ భారీ జోరు కనిపిస్తోంది. గురువారం ఉదయం కిలో వెండి ధర రూ.2,08,100కు చేరి కొత్త గరిష్టాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సుకు వెండి ధర 66.52 డాలర్లకు పైగా నమోదై మరో రికార్డు సృష్టించింది. సరఫరా కొరత, సేఫ్ ఇన్వెస్ట్‌మెంట్‌గా డిమాండ్ పెరగడం, వెండి ఆధారిత పెట్టుబడులు పెరగడం వల్ల ధరలు వేగంగా ఎగబాకుతున్నాయి. 2026 నుంచి చైనా వెండి ఎగుమతులపై ఆంక్షలు విధించే అవకాశాలున్నాయన్న వార్తలు కూడా మార్కెట్‌కు మరింత బలం ఇస్తున్నాయి. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు వెండి ధరలు 127 శాతం వరకు పెరగడం విశేషంగా మారింది.

## జివిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి శాస్త్ర, సాంకేతిక, వైజ్ఞానిక ప్రదర్శన





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో మండల స్థాయి శాస్త్ర, సాంకేతిక, వైజ్ఞానిక ప్రదర్శనను, జివిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి 1 జె. రామచంద్రుడు, మండల విద్యాధికారి 2, హాజరయ్య బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె. రామచంద్రుడు ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో జివిఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు కోడుమూరు, అమడగుంట్ల పాఠశాల విద్యార్థులు, లద్ద గిరి పాఠశాల విద్యార్థులు, తమ ప్రదర్శనలను ప్రదర్శించి నారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి ఎంతగానో దోహదపడతాయి అని, సైన్స్ ఉపాధ్యాయులు, రాజరాజేశ్వరి, రత్న నాయక్, శ్రీనివాసరెడ్డి, అనిత కుమారి, బాలికల పాఠశాల ఉపాధ్యాయురాలు, సులోచన, జ్యోతి, ఆమడగుంట్ల ఉపాధ్యాయుడు చంద్రమోహన్, లద్దగిరి ఉపాధ్యాయులు, నాగార్జున, విజయుడు పాల్గొని, విద్యార్థుల నైపుణ్యతను ప్రశంసించారు, ఈ కార్యక్రమంలో, ఉస్మాన్ సాహెబ్, లక్ష్మీదేవి, అరుణ, షఫీ అల్లా, సైన్స్ ల్యాబ్ అసిస్టెంట్ గాజుల కృష్ణమోహన్ పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల అభివృద్ధికి సహకారం

**– రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్**



మనగళం, కర్నూలు సిటీ : ముస్లిం మైనార్టీల అభివృద్ధికి తమవంతు సంపూర్ణ సహకారం అందజేస్తున్నామని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తెలిపారు. నగరంలోని ఉస్మానియా కళాశాలలో ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీస్ కౌన్సిల్ చైర్మన్ సయ్యద్ మహమూద్ పీర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అరబిక్ భాష దినోత్సవం, జాతీయ మైనార్టీ హక్కుల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ హాజరయ్యారు. ఏపీ ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారుక్ శుబ్లీ, జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఏపీ ఉర్దూ అకాడమీ కార్యదర్శి షేక్ గౌస్ పీర్, ఏపీ వక్ఫ్ బోర్డు సభ్యులు జాకీర్ అహ్మద్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని సయ్యద్ సబిహా పర్వీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కర్నూల్ ఎమ్మెల్యేగా, మంత్రిగా, రాజ్యసభ సభ్యునిగా ముస్లిం మైనార్టీల అభివృద్ధికి తాను ఎంతో కృషి చేశానని గుర్తు చేశారు. ప్రతిఏటా మే 16వ తేదీ తన పుట్టిన రోజు సందర్భంగా కుల మతాలకు అతీతంగా దేశంలో ఎవరూ చేయని విధంగా సామూహిక వివాహాలు జరిపించడంతోపాటు ఒక్కొక్క జంటకు లక్ష రూపాయల వస్తువులు అందజేస్తున్నామని చెప్పారు. ఉస్మానియా కళాశాల ఎదురుగా కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో షాదీఖానా నిర్మాణాన్ని చేసినట్లు ఆయన వివరించారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో కర్నూల్ నగరంలో ఉర్దూ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేశానని వివరించారు. రాయలసీమ హక్కుల ఐక్యవేదిక ద్వారా పోరాటం చేయడంతో ఉర్దూ యూనివర్సిటీతో పాటు రాయలసీమ యూనివర్సిటీ కర్నూల్ కు వచ్చిందన్నారు. అలాగే తాను ఇచ్చిన మార్జిన్ మనీతో ప్రభుత్వం ఉర్దూభవ నిర్మాణాన్ని చేపట్టిందని వివరించారు. దీంతోపాటు బీ.తాండ్రపాడు ఇతర ప్రాంతాలలో కూడా ముస్లిం మైనార్టీల కోసం శాదీఖాన నిర్మాణాలను చేపట్టినట్లు వివరించారు. కర్నూల్ నగరంలో చేపట్టిన ముస్లిం మైనార్టీ కి సంబంధించిన ప్రతి ప్రాజెక్టులో తన కృషి ఉందని ఆయన వివరించారు. కర్నూల్ నగరంలో మతాలు వేరైనా సోదర భావంతో జీవించడం ఇక్కడ ప్రత్యేకత అని ఆయన వివరించారు. మన దేశంలో మెజారిటీ కమ్యూనిటీల కంటే ముస్లిం మైనార్టీలకు సంబంధించి రాజ్యాంగపరంగా మెరుగైన హక్కులు కల్పించబడ్డాయని వివరించారు. తాను రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సమయంలో దేశానికి సంబంధించి కీలకమైన బిల్లుల ఆమోదం పొందడం కోసం బిజెపి పెద్దల ఆహ్వానం మేరకు తాను ఆ పార్టీలో చేరడం జరిగిందని, కేవలం కీలకమైన బిల్లుల ఆమోదం కోసమే ఆ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. తాను పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా ఉన్న సమయంలో కశ్మీర్ ప్రాంతంలో పర్యటించానని, అక్కడి ప్రజలు ఎంతో ఆప్యాయంగా చూశారని, వారికి సంబంధించిన వినతి పత్రాలను తాను స్వీకరించినట్లు గుర్తు చేశారు. ఎవరు ఏ మతానికి చెందిన వారైనా అన్ని మతాల సారాంశం మంచి చేయాలన్నదే అన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని చెప్పారు. మనదేశంలో వేల సంవత్సరాల క్రితం సంస్కృత భాష ఆవిర్భవించిందని, ఆ భాషను మన ప్రాంతంలో ఆదరించకున్నా, జర్మన్ లాంటి దేశాలలో ఆదరించడం అభినందనీయమని చెప్పారు. అక్కడ సంస్కృతం భాషకు సంబంధించి ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయని వివరించారు. అలాగే వందల సంవత్సరాల క్రితం క్రితం పుట్టిన అరబిక్ భాష అరబ్ దేశాలలో ప్రాచుర్యం కలిగిందని, ఆ భాషలో కూడా ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయని వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో అరబిక్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ కు తరలిపోయిందని, ప్రస్తుతం ఉన్న ఆంధ్రప్రదేశ్లో అరబిక్ డిపార్ట్మెంట్ ఏర్పాటుకు కృషి చేస్తామని, అన్ని కుదిరితే కర్నూల్ లో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామని ఆయన వెల్లడించారు. ఉస్మానియా కళాశాలలో చదివిన తన కుమారుడు రాష్ట్ర మంత్రిగా ప్రజలకు సేవ అందిస్తున్నాడని,ఇదే కళాశాలలో చదివిన తన కూతురు బెంగళూరులో పారిశ్రామికవేత్తగా ఎదిగారని ఆయన గతాన్ని గుర్తు చేసుకున్నారు. కర్నూల్ నగరంలో హజ్ హౌస్ నిర్మాణానికి ఎంతో ప్రయత్నం చేశామని, అయితే రాష్ట్ర విభజన నేపథ్యంలో అది సాధ్యం కాలేదని విచారం వ్యక్తం చేశారు. అనంతరం ఇతర వక్తలు మాట్లాడుతూ కర్నూల్ నగరంలో కుల ,మతాల కతీతంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. గత 30 సంవత్సరాలుగా ఆయన రాజకీయాల్లో ఉన్నప్పుడు నుండి కర్నూలు నగరంలో అన్ని సామాజిక వర్గాలతో పాటు ముస్లిం మైనార్టీల సంక్షేమానికి, అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (18.12.2025) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు.వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు.

కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదలీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

# అంతర్జాతీయ ఎమో డే: భావోద్వేగాలకు మాటిచ్చే రోజు... మానసిక ఆరోగ్యంపై మౌనాన్ని చెరిపే అవసరం

మనగళం, ఆధునిక సమాజంలో మనిషి జీవితం వేగంగా మారుతోంది. పని ఒత్తిళ్లు, పోటీ ప్రపంచం, సామాజిక అంచనాలు, కుటుంబ బాధ్యతలు ఈ అన్నింటి మధ్య మనిషి తన భావోద్వేగాలను లోపలే దాచుకుంటూ జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. నవ్వాలి అనిపించినప్పుడు నవ్వడం, బాధగా ఉన్నప్పుడు బాధపడటం సహజమైన మానవ లక్షణాలే అయినా, సమాజం మాత్రం వాటిని బలహీనతలుగా చూడడం ప్రారంభించింది. ఈ నేపథ్యాన్నే గుర్తుచేసే రోజుగా అంతర్జాతీయ ఎమో డే నిలుస్తోంది. ఇది అధికారికంగా ప్రకటించబడిన దినం కాకపోయినా, భావోద్వేగాల ప్రాధాన్యతను ప్రపంచానికి గుర్తు చేసే ప్రతీకాత్మక దినంగా మారింది. ఎమో అనే పదాన్ని చాలామంది తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. భావోద్వేగాలను వ్యక్తపరచేవారిని అతిగా సున్నితమైనవారిగా, జీవితాన్ని ఎదుర్కోలేని వారిగా ముద్ర వేయడం సమాజంలో సాధారణమైపోయింది. కానీ నిజానికి భావోద్వేగాలను దాచిపెట్టడం కాదు, అవి వ్యక్తపరచగలగడం ఒక బలమైన వ్యక్తిత్వానికి సూచన. మనిషి నవ్వు వెనుక దాగి ఉన్న బాధను, నిశ్శబ్దం వెనుక ఉన్న కలవరాన్ని గుర్తించకుండా, పైపై బలాన్ని మాత్రమే కొలిచే దృష్టికోణం అనేక మందిని మానసికంగా ఒంటరివారిగా మార్చుతోంది.

మానసిక ఆరోగ్యం గురించి మాట్లాడటం ఇంకా అనేక కుటుంబాల్లో, సమాజాల్లో నిషేధిత అంశంలా ఉంది. శారీరక గాయానికి చికిత్స తీసుకోవడం సహజంగా భావించే మన సమాజం, మనసుకు గాయం అయితే మాత్రం మౌనం పాటిస్తుంది. “బలంగా ఉండు”, “ఇవన్నీ ఊహలే”, “కాలంతో సర్దుకుంటాయి” వంటి మాటలు చాలామంది బాధను మరింత లోతుగా నొక్కేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఎమో డే ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తుంది భావోద్వేగాలను గుర్తించడం, వాటి గురించి మాట్లాడటం తప్పు కాదు, అవసరం.

ప్రత్యేకంగా యువతలో మానసిక ఒత్తిళ్లు పెరుగుతున్న కాలంలో ఈ దినానికి మరింత ప్రాధాన్యం ఏర్పడింది. చదువుల ఒత్తిడి, ఉద్యోగ భద్రతల లేమి, సామాజిక మాధ్యమాల్లో పోలికల సంస్కృతి ఇవన్నీ యువత మనసుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తమ బాధను ఎవరికీ చెప్పలేని స్థితిలో చాలామంది లోపలే కుంగిపోతున్నారు. కొన్నిసార్లు ఆ మౌనం ప్రమాదకరమైన నిర్ణయాలకు దారి తీస్తోంది. భావోద్వేగాలను వ్యక్తపరచడం, సహాయం కోరడం సాధారణమనే అవగాహన సమాజంలో పెరగాల్సిన అవసరం ఉంది.

అంతర్జాతీయ ఎమో డే మనకు గుర్తుచేసేది ఒక్కటే మనుషులు యంత్రాలు కాదు. భావాలు లేని జీవితాన్ని “బలమైన జీవితం”గా నిర్వచించడం ఒక ప్రమాదకరమైన ధోరణి. మనసు మాట్లాడాలనుకుంటే వినాలి, కన్నీళ్లు రావాలనుకుంటే ఆపకూడదు, సహాయం అవసరమైతే అడగాలి. ఈ సంస్కృతి పెరిగినప్పుడే మానసిక ఆరోగ్యంపై ఉన్న అపోహలు తొలగిపోతాయి. ఒకరినొకరు అర్థం చేసుకునే సమాజం ఏర్పడుతుంది.

ఈ రోజును ఒక వేడుకగా కాకుండా, ఒక ఆత్మపరిశీలన దినంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. మనం మన చుట్టూ ఉన్నవారి భావోద్వేగాలను గౌరవిస్తున్నామా? బాధలో ఉన్నవారిని తీర్పు వేయకుండా వినగలుగుతున్నామా? మానసిక ఆరోగ్యాన్ని శారీరక ఆరోగ్యంతో సమానంగా చూస్తున్నామా? ఈ ప్రశ్నలకు నిజాయితీగా సమాధానం చెప్పగలిగిన రోజే అంతర్జాతీయ ఎమో డే యొక్క అసలైన ఉద్దేశ్యం నెరవేరినట్టవుతుంది.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## గోవా విముక్తి దినోత్సవం: ఆలస్యంగా దక్కిన స్వేచ్ఛ.. భారత జాతీయ సంకల్పానికి చిరస్థాయీ సాక్ష్యం

1947లో భారతదేశం బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తి పొందిన తర్వాత, దేశమంతా స్వేచ్ఛా సంబరాల్లో మునిగిపోయింది. అయితే ఆ స్వాతంత్ర్య ఆనందం గోవా ప్రజలకు మాత్రం పూర్తిగా అందలేదు. స్వతంత్ర భారత దేశం అవతరించినప్పటికీ, గోవా పోర్చుగీసు పాలకుల అధీనంలోనే కొనసాగింది. దేశం మొత్తం ఒక కొత్త యుగంలోకి అడుగుపెడుతున్న సమయంలో, గోవా ప్రజలు మాత్రం శతాబ్దాల నాటి వలస పాలన బంధనాల్లోనే చిక్కుకుని జీవించాల్సి వచ్చింది. ఇది కేవలం ఒక ప్రాంతానికి సంబంధించిన సమస్య కాదుబీ స్వతంత్ర భారత జాతీయ సమగ్రతకు సంబంధించిన గంభీరమైన ప్రశ్నగా మారింది.

పోర్చుగీసు పాలన గోవాలో దాదాపు 450 ఏళ్ల పాటు కొనసాగింది. ఈ కాలంలో గోవా ప్రజలకు రాజకీయ స్వేచ్ఛలు లేవు, ప్రజాస్వామ్య హక్కులు లేవు, తమ భవితవ్యాన్ని తామే నిర్ణయించుకునే అవకాశం లేదు. గోవాను భారతదేశంలో భాగమని అంగీకరించడానికి పోర్చుగీసు పాలకులు సిద్ధపడలేదు. గోవా వారి పాలనలో ఒక విదేశీ కాలనీగా మాత్రమే కొనసాగాలని వారు పట్టుబట్టారు. ఈ అహంకారపూరిత వైఖరి గోవా ప్రజల్లో ఆగ్రహాన్ని, స్వాతంత్ర్య కాంక్షను మరింత బలపరిచింది. అణచివేత ఎంత తీవ్రమైనదైనా, గోవా ప్రజలలో స్వేచ్ఛ కోసం పోరాడే తపన ఎప్పుడూ ఆరిపోలేదు. సత్యాగ్రహాలు, నిరసనలు, రహస్య ఉద్యమాలు, భారత జాతీయ ఉద్యమంతో అనుసంధానం ఇలా అనేక రూపాల్లో గోవా విముక్తి ఉద్యమం కొనసాగింది. పోర్చుగీసు పాలనకు వ్యతిరేకంగా మాట్లాడిన వారిని జైళ్లకు పంపారు, ఉపాధులు కోల్పోయేలా చేశారు, కుటుంబాలను వేధింపులకు గురి చేశారు. అయినప్పటికీ, గోవా ప్రజలు తలవంచలేదు. భారతదేశంలో భాగమవ్వాలన్న ఆకాంక్ష వారి పోరాటానికి ప్రాణంగా నిలిచింది. ఈ ఉద్యమం శబ్దం తక్కువగా ఉన్నా, దాని లోతు మాత్రం అత్యంత బలమైనది.

భారత ప్రభుత్వం గోవా సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు మొదట దౌత్య మార్గాలనే ఆశ్రయించింది. అంతర్జాతీయ వేదికలపై పోర్చుగీసు ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ప్రయత్నాలు సాగాయి. అయితే, పోర్చుగీసు పాలకులు తమ వలస అహంకారాన్ని వీడకపోవడంతో ఆ ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలో, స్వతంత్ర భారతానికి తన భౌగోళిక సమగ్రతను కాపాడుకోవడం తప్ప మరో మార్గం లేకుండా పోయింది. అప్పుడు తీసుకున్న నిర్ణయమే 1961 డిసెంబర్‌లో అమలైన 'ఆపరేషన్ విజయ్'.

ఈ సైనిక చర్యను అప్పట్లో కొందరు విమర్శించినా, అది ఆక్రమణ చర్య కాదు, విముక్తి చర్య అని చరిత్ర స్పష్టంగా నిరూపించింది. కేవలం 36 గంటల వ్యవధిలోనే పోర్చుగీసు పాలనకు ముగింపు పలికింది. డిసెంబర్ 19, 1961న గోవా భారతదేశంలో భాగమైంది. ఆ రోజు గోవా ప్రజలు మొదటిసారిగా నిజమైన స్వేచ్ఛను అనుభవించారు. తమ భూమిపై తామే నిర్ణయాలు తీసుకునే హక్కు వారికి దక్కింది. ఈ ఘట్టం భారత జాతీయ స్వాభిమానానికి ఒక కీలక విజయంగా నిలిచింది. గోవా విముక్తి దినోత్సవం కేవలం ఒక చారిత్రక తేదీ మాత్రమే కాదుబీ అది స్వతంత్ర భారత ప్రయాణంలో ఒక కీలక మైలురాయి. ఇది మనకు ఒక ముఖ్యమైన సత్యాన్ని గుర్తు చేస్తుంది. స్వాతంత్ర్యం ఎప్పుడూ సహజంగా దక్కదు, దానికి పోరాటం అవసరం. అలాగే స్వాతంత్ర్యం ఒకసారి దక్కిన తర్వాత కూడా దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తరంపై ఉంటుంది. వలస పాలన భౌతికంగా ముగిసినప్పటికీ, నేడు దేశం కొత్త రకాల ఆధిపత్యాలను ఎదుర్కొంటోంది. ఆర్థిక అసమానతలు, సాంస్కృతిక విఘటనలు, ప్రజాస్వామ్య విలువల పట్ల నిర్లక్ష్యం ఇవన్నీ ఆధునిక సవాళ్లుగా మారాయి. గోవా విముక్తి చరిత్ర మనకు నేర్పే అసలు పాఠం ఇదే. జాతీయ ఏకత్వం, స్వేచ్ఛ, ఆత్మగౌరవం కోసం అవసరమైతే కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ఏ పాలన నిలవలేదన్న సత్యాన్ని గోవా విముక్తి స్పష్టంగా చాటిచెప్పింది. నేటి తరానికి, రేపటి తరానికి ఈ చరిత్ర ఒక హెచ్చరిక, ఒక ప్రేరణ. గోవా ప్రజల త్యాగాలను స్మరించుకోవడమే కాదు, ఆ స్వేచ్ఛ విలువను ఆచరణలో నిలబెట్టడమే గోవా విముక్తి దినోత్సవానికి నిజమైన అర్థం. 1947లో భారతదేశం బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తి పొందిన తర్వాత, దేశమంతా స్వేచ్ఛా సంబరాల్లో మునిగిపోయింది. అయితే ఆ స్వాతంత్ర్య ఆనందం గోవా ప్రజలకు మాత్రం పూర్తిగా అందలేదు. స్వతంత్ర భారత దేశం అవతరించినప్పటికీ, గోవా పోర్చుగీసు పాలకుల అధీనంలోనే కొనసాగింది. దేశం మొత్తం ఒక కొత్త యుగంలోకి అడుగుపెడుతున్న సమయంలో, గోవా ప్రజలు మాత్రం శతాబ్దాల నాటి వలస పాలన బంధనాల్లోనే చిక్కుకుని జీవించాల్సి వచ్చింది. ఇది కేవలం ఒక ప్రాంతానికి సంబంధించిన సమస్య కాదుబీ స్వతంత్ర భారత జాతీయ సమగ్రతకు సంబంధించిన గంభీరమైన ప్రశ్నగా మారింది. పోర్చుగీసు పాలన గోవాలో దాదాపు 450 ఏళ్ల పాటు కొనసాగింది. ఈ కాలంలో గోవా ప్రజలకు రాజకీయ స్వేచ్ఛలు లేవు, ప్రజాస్వామ్య హక్కులు లేవు, తమ భవితవ్యాన్ని తామే నిర్ణయించుకునే అవకాశం లేదు. గోవాను భారతదేశంలో భాగమని అంగీకరించడానికి పోర్చుగీసు పాలకులు సిద్ధపడలేదు. గోవా వారి పాలనలో ఒక విదేశీ కాలనీగా మాత్రమే కొనసాగాలని వారు పట్టుబట్టారు. ఈ అహంకారపూరిత వైఖరి గోవా ప్రజల్లో ఆగ్రహాన్ని, స్వాతంత్ర్య కాంక్షను మరింత బలపరిచింది. అణచివేత ఎంత తీవ్రమైనదైనా, గోవా ప్రజలలో స్వేచ్ఛ కోసం పోరాడే తపన ఎప్పుడూ ఆరిపోలేదు. సత్యాగ్రహాలు, నిరసనలు, రహస్య ఉద్యమాలు, భారత జాతీయ ఉద్యమంతో అనుసంధానం ఇలా అనేక రూపాల్లో గోవా విముక్తి ఉద్యమం కొనసాగింది. పోర్చుగీసు పాలనకు వ్యతిరేకంగా మాట్లాడిన వారిని జైళ్లకు పంపారు, ఉపాధులు కోల్పోయేలా చేశారు, కుటుంబాలను వేధింపులకు గురి చేశారు. అయినప్పటికీ, గోవా ప్రజలు తలవంచలేదు. భారతదేశంలో భాగమవ్వాలన్న ఆకాంక్ష వారి పోరాటానికి ప్రాణంగా నిలిచింది. ఈ ఉద్యమం శబ్దం తక్కువగా ఉన్నా, దాని లోతు మాత్రం అత్యంత బలమైనది. భారత ప్రభుత్వం గోవా సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు మొదట దౌత్య మార్గాలనే ఆశ్రయించింది. అంతర్జాతీయ వేదికలపై పోర్చుగీసు ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ప్రయత్నాలు సాగాయి. అయితే, పోర్చుగీసు పాలకులు తమ వలస అహంకారాన్ని వీడకపోవడంతో ఆ ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలో, స్వతంత్ర భారతానికి తన భౌగోళిక సమగ్రతను కాపాడుకోవడం తప్ప మరో మార్గం లేకుండా పోయింది. అప్పుడు తీసుకున్న నిర్ణయమే 1961 డిసెంబర్‌లో అమలైన 'ఆపరేషన్ విజయ్'. ఈ సైనిక చర్యను అప్పట్లో కొందరు విమర్శించినా, అది ఆక్రమణ చర్య కాదు, విముక్తి చర్య అని చరిత్ర స్పష్టంగా నిరూపించింది. కేవలం 36 గంటల వ్యవధిలోనే పోర్చుగీసు పాలనకు ముగింపు పలికింది. డిసెంబర్ 19, 1961న గోవా భారతదేశంలో భాగమైంది. ఆ రోజు గోవా ప్రజలు మొదటిసారిగా నిజమైన స్వేచ్ఛను అనుభవించారు. తమ భూమిపై తామే నిర్ణయాలు తీసుకునే హక్కు వారికి దక్కింది. ఈ ఘట్టం భారత జాతీయ స్వాభిమానానికి ఒక కీలక విజయంగా నిలిచింది.

# వన్యప్రాణుల సంరక్షణ పై పశుసంవర్ధక శాఖ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

మన గళండోన్ : పట్టణంలోనిప్రాంతీయ పశువైద్యశాల సమావేశ మందిరంలో డోన్ మరియు ప్యాపిలి మండలంలో పశు వైద్యులకు, పారా సిబ్బందికి,పశు వైద్యసహాయకులకు వన్యప్రాణుల సంరక్షణ పై డాక్టర్ .ఆర్ నాగరాజు అసిస్టెంట్ డైరెక్టర్ వారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు డాక్టర్ విక్టర్ ప్యాపిలి అసిస్టెంట్ డైరెక్టర్, డాక్టర్ .పద్మావతి దేవి, డాక్టర్ గౌసియ బేగం, డాక్టర్.భాను పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ బెంగళూరు శాస్త్రవేత్త, శంకర్ శాస్త్రవేత్త పాల్గొని సిబ్బందికి పవర్ పాయింట్ ప్రసేంట్ టేషాన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. శ్రీధర్ బెంగళూరు శాస్త్రవేత్త మాట్లాడుతూ కొంతమంది పులులను, చిరుతపులులను, చంపి వాటి యొక్క గోర్లను వెంట్రుకలను, చర్మాన్ని అమ్మి వ్యాపారం చేయుచున్నారని అట్టి వారికి వన్యప్రాణుల సంరక్షణ చట్టం 1972 ప్రకారం శిక్ష అర్హులు. వన్యప్రాణులు పశువులను చంపినప్పుడు పశు వైద్యాధికారి శవ పరీక్షలు నిర్వహించి రైతులకు నష్టపరిహారం కూడా చెల్లిస్తుందని తెలిపారు, కొంతమంది దుప్పి మాంసం కోసం వాటిని చంపినా, అడవి పందులను చంపినా,తోడేళ్లను చంపినా ,వన్యప్రానులను ఉరివేసి చంపినా శిక్షార్హులు దాని వలన వాటి అంతరించేఅంతరించే ప్రమాదం ఉందని తెలిపారు. డోన్ మరియు పాపిలి మండలంలో అడవి ప్రాంతంలో ఎక్కువగా చిరుత పులులు ఉన్నాయని,అవి చిన్న చిన్న జంతువులను వేటాడే తింటాయని గొర్రెలు, మేకలను, కుక్కలను,దూడలను తింటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిరుతపులులు జనావాస ప్రాంతంలోకి ఇళ్లల్లోకి ప్రవేశించి కుక్కలను, కోళ్ళను, దూడలను పట్టి తింటాయని తెలిపారు. మనుషుల మీద కూడా దాడి చేయడం జరుగుతుందని అవి వచ్చినప్పుడు మనుషులు పరిగెత్తకుండా నిల్చున్న చోటనే నిశబ్దంగా ఉండాలని




తెలిపారు. ఐదు సంవత్సరముల కాలంలో పులులు మరియు ఏనుగులు కూడా మన అడవి ప్రాంతంలోకి వచ్చే ఆస్కారం ఉందని తెలిపారు.వాటిని గుర్తించడం అలాంటే చిరుత పులి పాదాలు ముద్రలను బట్టి గుర్తించాలని తెలిపారు.మన నివాస ప్రాంతంలొ ఉండే పందుల ద్వారా అడవి పందులకు జునోటిక్ వ్యాదులైన స్వైన్ ఫివార్ వ్యాది వచ్చి 90 % అడవి పందులు చనిపోతున్నాయని తెలిపారు.

# ద్రోణాచలం సేవా సమితి కి ఉత్తమ సేవా పురస్కారం అందజేత

మన గళంబేతంచర్ల పట్టణంలోని లైఫ్ యువనేత్ర సేవా సమితి వారి 9వ వార్షికోత్సవం బేతంచెర్ల అమ్మవారి శాలలో నిర్వహించారు ఈ సందర్భంగా ద్రోణాచలం సేవా సమితి వారు చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా చూస్తూ సమాజానికి ఉత్తమ సేవలు అందిస్తున్న పలువురికి సన్మానించారు అందులో భాగంగా ద్రోణాచలం సేవా సైనికులను ముఖ్య అతిధులు గా విచ్చేసిన కర్నూల్ డి. ఎస్పీ మహబూబ్ బాషా, డోన్ డి.ఎస్పి శ్రీనివాసులు సేవా సైనికులను ఉత్తమ సేవా పురస్కారం అందించి, శాలువాతో సత్కరించారు.




# ఆదోని ను జిల్లాగా ప్రకటిస్తేనే ఆలూరు ప్రాంత అభివృద్ధి.

**– రిలే దీక్షల్లో బీజేపీ నాయకులు.**

( ఆలూరు మనగళం ): వెనుకబడిన ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని ను జిల్లాగా ప్రకటించాలని బీజేపీ నాయకులు చిదానంద, వెంకట రాముడు, తిమ్మప్ప రవీంద్ర రావు అన్నారు. గురువారం ఆలూరు బస్టాండ్ లో ఆదోని జిల్లా సాధన కోసం ఆలూరు జెఏసి అద్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు 7రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో బీజేపీ నాయకులు ప్రకాష్ రావు, నరసింహులు, రాజగోపాల్,సోమల నాయుడు కూర్చున్నారు. వీరికి ఆలూరు జెఏసి నాయకులు కత్తి రామాంజనేయులు, భూపేష్, ఎల్లప్ప, చంద్రకాంత్ రెడ్డి, రామాంజినేయులు, చాపల గోపాల్ సంగీబావం ప్రకటించారు. వెనుకబడిన ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా కావాలని బీజేపీ అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్తమన్నారు. ఇందుకోసం బిజెపి పార్టీ నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. పక్షిమ ప్రాంతమైన ఆలూరులో ప్రాజెక్టులు రావాలన్న,




నిరుద్యోగ సమస్య తీరి వలసలు ఆపాలన్న ఆదోని జిల్లా అవసరం ఎంతైనా ఉందనీ బీజేపీ నాయకులు అన్నారు.

# ఆర్టీసీలో కొరియర్ మరియు పార్సెల్ డోర్ డెలివరీ మాసోత్సవాలు

మన గళం బనగానపల్లె : ఆర్టీసీలో ఈనెల 20వ తేదీ నుండి కొరియర్ మరియు పార్సెల్ డోర్ డెలివరీ మాసోత్సవాలు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో కొరియర్ మరియు పార్సెల్ సర్వీస్ కార్గో విభాగము అతి తక్కువ ధరతో వేగంగా గమ్యస్థానాలకు వారి వారి పార్సెల్లును పంపిస్తున్న విషయం తెలిసిందే దీనిలో భాగంగా 01.09.21 తేదీ నుండి డోర్ డెలివరీ సౌకర్యం కూడా ఆర్టీసీ ప్రారంభించింది. ఇందులో భాగంగా ఈనెల 20వ తేదీ నుండి జనవరి నెల 19వ తేదీ వరకు ఆర్టీసీలో డోర్ డెలివరీ మాస ఉత్సవాలు చేయడం జరుగుతున్నది దీనిలో భాగంగా డోర్ డెలివరీ 84 పట్టణాలలోని 10 కిలోమీటర్ల పరిధిలో చిన్న కవర్ నుండి 50 కేజీల పార్సల్ వరకు ఈ డోర్ డెలివరీ చేయబడును కాబట్టి ఈ సౌకర్యాన్ని బనగానపల్లి అవుకు కొలిమిగుండ్ల మరియు బేతంచెర్ల పట్టణ ప్రజలందరూ వినియోగించుకోవాల్సిందిగా కోరడమైనది శశి భూషణ్ డిపో మేనేజర్ బనగానపల్లి డిపో



# ఏపి స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా.

( ఆలూరు మనగళం ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు డిసెంబర్ 22వ తేదిన జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎల్ ఆనంద్ రాజ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ వి.రమాదేవి, గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకులు సోమవారం ఉదయం 10గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఈ జాబ్ మేళాలో 11 కంపెనీ ప్రతినిధులు పాల్గొంటున్నట్లు తెలిపారు. జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ, యువకులు విద్యార్హతలు పదవ తరగతి, ఇంటర్ ఏదైనా డిగ్రీ, చదివి 18–35 సంవత్సరాల లోపు వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని, ఈ జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 నుండి 20 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే




అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్, ఆధార్ కార్డ్, రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాల కోసం 9010003132 నంబర్ ను సంప్రదించగలరన్నారు.

# పత్తిని కొనుగోలు చేయాలని రోడ్డు ఎక్కిన రైతన్నలు...

- జాతీయ రహదారిపై నిలిచిపోయిన వాహనాలు...
- కపాస్ కిసాన్ యాప్ రైతులకు అవసరం లేదు...
- మురారి పత్తి మిల్లు దగ్గర రైతులు ఆందోళన...






నందవరం డిసెంబర్ 18 మనగళం న్యూస్ : నందవరం మండల పరిధిలోనే ముగితి గ్రామంలో ఎమ్మిగనూరు హైవే నుంచి రాయచూర్ హైవే వెళ్లే రహదారిలో ఉన్నటువంటి మురారి పత్తి మిల్లు దగ్గర గురువారం రైతులు ఆందోళన చేపట్టారు కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు బుకింగ్ చేసుకున్న తర్వాత ఫలానా తేదీకి రావాలని టైం కు తీసుకొని రావాలని చెప్పడంతో ఈరోజు సుమారు దాదాపు 1000 బండ్లు పత్తిని మురారి మిల్లుకు తీసుకుని రావడం జరిగింది కానీ అక్కడ ఉన్నటువంటి అధికారులు మాత్రం టైం అయిపోయిందని కొన్ని బండ్లు ను రిటర్న్ పంపించడం మరియు పత్తి బాగాలేదని మరో కొన్ని బండ్లును వెనక్కి పంపించడం వల్ల పత్తి వివిధ గ్రామాల రైతులు రోడేకి ధర్నా చేయడం జరిగింది ఎక్కడివి అక్కడే నిలిచిపోయిన వాహనాలు పత్తి కొనుగోలు చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొనుగోలును చేస్తున్న సీసీఐ మొదట ఎకరాకు 12 క్వింటాళ్లు కొనుగోలు చేసి ప్రస్తుతం ఏడు క్వింటాళ్లను మాత్రమే కొనుగోలు చేస్తుందని ఆరోపించారు. మిగతా పంటను రైతులు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించి నష్టపోతున్నట్లు రైతులు తెలిపారు తేమతో సంబంధం లేకుండా పత్తి కొనుగోలును జరపాలని , ఎకరాకు ఏడు క్వింటాలు బదులు 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనతో జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి.




# నష్టాల్లో సూచీలు.. మీషో షేరు దూకుడు..




ముంబై , డిసెంబర్ 18 , మనగళం : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజూ నష్టాల్లో కొనసాగుతున్నప్పటికీ, తాజాగా లిస్టైన మీషో లిమిటెడ్ షేరు మాత్రం ఇందుకు భిన్నంగా దూసుకుపోతోంది. అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్, నిఫ్టీ పడిపోతున్న వేళ, మీషో షేరు ఒక్కటే ఇన్వెస్టర్లకు లాభాల పంట పండిస్తోంది. ఇవాళ్టి ట్రేడింగ్‌లో ఈ షేరు ఏకంగా 16 శాతం పెరిగి ఆల్ టైమ్ గరిష్ఠాన్ని తాకింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో మీషో షేరు రూ.254.40 స్థాయికి చేరుకుని కొత్త రికార్డు నెలకొల్పింది. డిసెంబర్ 10న స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ అయిన ఈ కంపెనీ, కేవలం 7 ట్రేడింగ్ రోజుల్లోనే 130 శాతానికి పైగా లాభాన్ని అందించింది. ఐపీఓ ఇష్యూ ధర రూ.111గా ఉండగా, ఎన్ఎస్ఈలో 46 శాతం ప్రీమియంతో రూ.162.50 వద్ద లిస్టింగ్ అయింది. అప్పటి నుంచి వరుసగా అప్పర్ సర్క్యూట్లతో ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ ఐపీఓకు మార్కెట్‌లో అనూహ్య స్పందన లభించింది. మొత్తం ఇష్యూ 79 రెట్లకు పైగా సబ్‌స్క్రైబ్ కావడం విశేషం. తాజాగా వచ్చిన లాభాలతో మీషో కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1.05 లక్షల కోట్లను దాటింది. పలు బ్రోకరేజీ సంస్థలు ఈ స్టాక్‌పై పాజిటివ్ అంచనాలు వ్యక్తం చేస్తూ టార్గెట్ ధరను పెంచడంతో కొనుగోళ్లకు మరింత మద్దతు లభిస్తోంది. ఇదిలా ఉండగా, గురువారం మధ్యాహ్నం 3 గంటల సమయానికి సెన్సెక్స్ సుమారు 150 పాయింట్ల నష్టంతో 84,400 స్థాయిలో, నిఫ్టీ సుమారు 30 పాయింట్ల నష్టంతో 25,800 దిగువన ట్రేడవుతున్నాయి. మార్కెట్లు బలహీనంగా ఉన్నా, మీషో షేరు మాత్రం దూకుడు కొనసాగించడం ఇన్వెస్టర్లలో ఆసక్తిని మరింత పెంచుతోంది.

# ఈపీఎఫ్ఓ నుంచి యజమానులకు భారీ ఊరట..

న్యూఢిల్లీ , డిసెంబర్ 18 , మనగళం : ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఈపీఎఫ్ఓ సంస్థల యజమానులకు కీలకమైన గుడ్ న్యూస్ అందించింది. గతంలో వివిధ కారణాల వల్ల తమ ఉద్యోగులను ప్రావిడెంట్ ఫండ్ పరిధిలోకి తీసుకురాలేని యజమానుల కోసం 'ఎంప్లాయీస్ ఎన్‌రోల్‌మెంట్ స్కీమ్%-%2025' పేరుతో ప్రత్యేక పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా అర్హులైన ఉద్యోగులను స్వచ్ఛందంగా పీఎఫ్ ఖాతాలో నమోదు చేసుకునేందుకు యజమానులకు ఆరు నెలల సమయాన్ని కల్పించింది.

ఈఈఎస్%-%2025 పథకం 2025 నవంబర్ నుంచి ఆరు నెలల పాటు అమల్లో ఉంటుందని ఈపీఎఫ్ఓ స్పష్టం చేసింది. 2017 జూలై 1 నుంచి 2025 అక్టోబర్ 31 మధ్యకాలంలో పీఎఫ్ పరిధిలోకి రాని ఉద్యోగులకు ఈ పథకం వర్తిస్తుంది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని యజమానులు తమ సంస్థల్లో పనిచేసిన ఉద్యోగులను పీఎఫ్‌లో చేర్చడంతో పాటు, పెండింగ్ బకాయిలను కూడా సులభంగా చెల్లించవచ్చని ఈపీఎఫ్ఓ తెలిపింది. ఈ పథకం కింద యజమానులకు భారీ ఊరట కల్పించారు. గతంలో ఉద్యోగి వాటాను జీతం నుంచి మినహాయించని పరిస్థితుల్లోనూ, యజమాని కేవలం తన వాటా, వర్తించే వడ్డీ, పరిపాలనా ఛార్జీలతో పాటు నామమాత్రంగా రూ.100 జరిమానా చెల్లిస్తే సరిపోతుందని స్పష్టం చేసింది. దీంతో భారీ జరిమానాలు, కఠిన చర్యల భయంలేకుండా పాత తప్పిదాలను సరిదిద్దుకునే అవకాశం లభించింది. ఇప్పటికే విచారణ ఎదుర్కొంటున్న సంస్థలు కూడా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని ఈపీఎఫ్ఓ పేర్కొంది. 'అందరికీ సామాజిక భద్రత' అనే జాతీయ లక్ష్యాన్ని సాధించడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ పథకంపై యజమానుల్లో అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, ఎస్ఎంఎస్‌లు, ఈ-మెయిల్స్ ద్వారా పూర్తి సమాచారాన్ని అందిస్తామని ఈపీఎఫ్ఓ తెలియజేసింది.




# రైళ్లలో లగేజీపై కఠిన నిబంధనలు..



న్యూఢిల్లీ , డిసెంబర్ 18 , మనగళం : రైలులో ప్రయాణించే వారికి భారత రైల్వే కీలక హెచ్చరిక జారీ చేసింది. నిర్దేశించిన పరిమితికి మించి లగేజీ తీసుకెళ్తే ఇకపై తప్పనిసరిగా అదనపు రుసుము చెల్లించాల్సి ఉంటుందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ వివరాలు వెల్లడించారు. విమాన ప్రయాణానికి ఉన్నట్లే రైలు ప్రయాణంలోనూ సామాను నిబంధనలను కఠినంగా అమలు చేయాలని రైల్వే నిర్ణయించింది.

రైల్వే నిబంధనల ప్రకారం ప్రతి ప్రయాణికుడికి వారి ప్రయాణ తరగతిని బట్టి ఒక నిర్దిష్ట బరువు వరకు ఉచిత లగేజీ అనుమతి ఉంటుంది. ఈ పరిమితిని మించితే అదనపు ఛార్జీలు తప్పవు. రెండవ తరగతి ప్రయాణికులు ఉచితంగా 35 కిలోల వరకు లగేజీ తీసుకెళ్లవచ్చు. అవసరమైతే 70 కిలోల వరకు తీసుకెళ్లేందుకు అనుమతి ఉన్నప్పటికీ అదనపు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. స్లీపర్ క్లాస్ ప్రయాణికులకు ఉచితంగా 40 కిలోల వరకు అనుమతి ఉంది. వారు గరిష్ఠంగా 80 కిలోల వరకు లగేజీ తీసుకెళ్లవచ్చు కానీ అదనపు ఛార్జీలు వర్తిస్తాయి.

ఏసీ 3-టైర్, చైర్ కార్ వంటి కోచ్‌లలో ప్రయాణించే వారికి లగేజీ విషయంలో మరింత కఠిన నిబంధనలు అమలులో ఉన్నాయి. ఈ తరగతుల్లో గరిష్ఠంగా 40 కిలోల వరకు మాత్రమే లగేజీ తీసుకెళ్లడానికి అనుమతి ఉంది. ఈ పరిమితిని మించిన లగేజీని నిబంధనల ప్రకారం అనుమతించరు. అదనపు లగేజీ ప్రయాణికుల సౌకర్యానికి ఆటంకం కలిగించడమే కాకుండా భద్రత, పారిశుద్ధ్య సమస్యలకు కారణమవుతుందని రైల్వే అధికారులు పేర్కొంటున్నారు.

భారీ లగేజీ కోచ్‌ల కదలికకు ఆటంకం కలిగించడం, ప్రమాదాల ముప్పును పెంచడం వంటి అంశాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే వివరణ ఇచ్చింది. అందువల్ల ప్రయాణికులు రైలు ప్రయాణానికి ముందు తమ లగేజీ బరువు నిబంధనలకు అనుగుణంగా ఉందో లేదో తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని రైల్వే సూచించింది. పరిమితికి మించిన లగేజీ ఉంటే ముందుగానే బుక్ చేసుకోవాలని, లేదంటే ప్రయాణ సమయంలో అదనపు ఛార్జీలకు సిద్ధంగా ఉండాలని తెలిపింది.

# జనవరి నుంచి ఎంజీ కార్లకు ధరల షాక్

హైదరాబాద్ ,డిసెంబర్ 18 , మనగళం : ఎంజీ కారు కొనాలనుకుంటున్న వినియోగదారులకు కొత్త ఏడాది మొదట్లోనే షాక్ తగలనుంది. జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా తమ వాహనాల ధరలను పెంచుతున్నట్లు అధికారికంగా ప్రకటించింది. జనవరి 1 నుంచి అన్ని ఎంజీ మోడళ్ల ధరలు మోడల్‌ను బట్టి గరిష్ఠంగా 2 శాతం వరకు పెరుగుతాయని కంపెనీ వెల్లడించింది. ముడిసరుకుల ధరలు పెరగడం, తయారీ వ్యయాలు అధికమవడం, అంతర్జాతీయ మార్కెట్లలో ఏర్పడిన స్థూల ఆర్థిక పరిస్థితుల ప్రభావం కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎంజీ మోటార్ తెలిపింది. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ఎంజీ హెక్టర్, జడ్ఎస్ ఈవీ, గ్లోస్టర్, ఆస్టర్, కామెట్, విండ్సర్ వంటి అన్ని మోడళ్లపై ఈ ధరల పెంపు ప్రభావం చూపనుంది. అయితే ప్రతి మోడల్, వేరియంట్‌కు ధర పెరుగుదల ఒకేలా ఉండదని, స్వల్ప తేడాలు ఉంటాయని కంపెనీ స్పష్టం చేసింది. కొత్త ఏడాది ప్రారంభంలో వాహనాల ధరలను సవరించడం ఆటోమొబైల్ రంగంలో సాధారణంగా మారింది. ఇప్పటికే మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ వంటి లగ్జరీ బ్రాండ్‌లతో పాటు హ్యుందాయ్, హోండా, స్కోడా వంటి ప్రముఖ కంపెనీలు కూడా జనవరి నుంచి తమ కార్ల ధరలను 2 నుంచి 3 శాతం వరకు పెంచనున్నట్లు ప్రకటించాయి. ఇదే ధోరణిలో మరిన్ని సంస్థలు ముందుకు వచ్చే అవకాశముందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. అయితే దేశీయ ఆటో దిగ్గజం మహీంద్రా అండ్ మహీంద్రా మాత్రం ప్రస్తుతానికి జనవరిలో ధరలు పెంచే ఆలోచన లేదని స్పష్టం చేసింది. భవిష్యత్తులో ఉత్పత్తి వ్యయాలు మరింత పెరిగితేనే ధరల సవరణపై నిర్ణయం తీసుకుంటామని మహీంద్రా తెలిపింది. ఈ నేపథ్యంలో ఎంజీ కారు కొనాలనుకునే వారు ధరల పెంపు అమల్లోకి వచ్చేలోపు నిర్ణయం తీసుకుంటే కొంతమేర లాభపడే అవకాశం ఉందని ఆటో మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

# ఒక్కసారి పెట్టుబడి.. ప్రతి నెలా ఖాతాలో డబ్బు

హైదరాబాద్ ,డిసెంబర్ 18 , మనగళం : సురక్షిత పెట్టుబడి, స్థిర ఆదాయం కోరుకునే సామాన్యుల మొదటి ఎంపికగా పోస్టాఫీసు పథకాలు నిలుస్తున్నాయి. ముఖ్యంగా ఒక్కసారి డబ్బు పెట్టి ప్రతి నెలా పెన్షన్‌లా ఆదాయం పొందాలనుకునే వారికి పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ మంచి అవకాశంగా మారింది. డబ్బుకు పూర్తి భద్రత ఉండటంతో పాటు ప్రభుత్వం నిర్ధారించిన వడ్డీ లభించడంతో ఈ పథకంపై ఆసక్తి పెరుగుతోంది.

పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌లో ఖాతాదారులు పదే పదే డబ్బు జమ చేయాల్సిన అవసరం లేదు. ఒకేసారి పెట్టుబడి పెడితే సరిపోతుంది. ప్రస్తుతం ఈ పథకంపై వార్షికంగా 7.4 శాతం వడ్డీని ప్రభుత్వం అందిస్తోంది. ఈ వడ్డీ ప్రతి నెలా నేరుగా ఖాతాదారుడి సేవింగ్స్ అకౌంట్‌లో జమ అవుతుంది. జమ అయిన మొత్తాన్ని అవసరాల కోసం వినియోగించుకోవచ్చు లేదా విత్‌డ్రా చేసుకోవచ్చు. ఈ పథకంలో ఖాతా తెరవడం చాలా సులువు. కనీసంగా రూ.1,000తోనే అకౌంట్ ఓపెన్ చేయవచ్చు. ఒక వ్యక్తి సింగిల్ అకౌంట్‌లో గరిష్ఠంగా రూ.9 లక్షల వరకు పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది. జాయింట్ అకౌంట్ తీసుకుంటే గరిష్ఠ పరిమితి రూ.15 లక్షల వరకు ఉంటుంది. ముగ్గురు వ్యక్తులు కలిసి జాయింట్ అకౌంట్ తెరవవచ్చు. ఆదాయం విషయానికి వస్తే ఈ స్కీమ్ మరింత ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఒక వ్యక్తి సింగిల్ అకౌంట్‌లో గరిష్ఠ పరిమితి అయిన రూ.9 లక్షలు డిపాజిట్ చేస్తే, ప్రస్తుత వడ్డీ రేటు ప్రకారం ప్రతి నెలా సుమారు రూ.5,550 వడ్డీ రూపంలో అందుతుంది. ఈ ఆదాయం ఐదు సంవత్సరాల మెచ్యూరిటీ కాలం మొత్తం స్థిరంగా వస్తూనే ఉంటుంది. నెలవారీ ఇంటి ఖర్చులు, ఇతర అవసరాలకు ఇది మంచి ఆర్థిక ఆధారంగా ఉపయోగపడుతుంది.

ఈ పథకంలోని మరో ప్రధాన లాభం అసలు సొమ్ముకు పూర్తి భరోసా ఉండటమే. మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌కు ఐదు సంవత్సరాల మెచ్యూరిటీ ఉంటుంది. ఐదేళ్ల పాటు ప్రతి నెలా వడ్డీ పొందిన తరువాత, మీరు మొదట పెట్టిన మొత్తం మొత్తాన్ని పూర్తిగా తిరిగి చెల్లిస్తారు. అంటే వడ్డీతో పాటు మీ పెట్టుబడీ కూడా సురక్షితంగా ఉంటుంది.

ఈ పథకంలో చేరాలంటే ముందుగా మీ దగ్గరలోని పోస్టాఫీసులో సేవింగ్స్ అకౌంట్ ఉండాలి. అవసరమైన డాక్యుమెంట్స్ సమర్పించి అకౌంట్ ఓపెన్ చేయవచ్చు. ఖాతా తెరిచిన తర్వాత వచ్చే నెల నుంచే మీ నెలవారీ ఆదాయం ప్రారంభమవుతుంది. రిటైర్డ్ వ్యక్తులు, గృహిణులు, స్థిర ఆదాయం కోరుకునే వారు ఈ స్కీమ్‌ను వినియోగించుకుంటే భవిష్యత్తుకు ఆర్థిక భద్రత ఏర్పడే అవకాశం ఉంది.

## చలికాల షెడ్యూల్‌పై మండిపాటు..



లక్నో , డిసెంబర్ 18 , మనగళం : దట్టమైన పొగమంచు, తీవ్రమైన వాయు కాలుష్యం కారణంగా లక్నోలో భారత్ - దక్షిణాఫ్రికా మధ్య జరగాల్సిన నాలుగో టీ20 మ్యాచ్ పూర్తిగా రద్దయ్యింది. ఏకనా స్టేడియంలో బుధవారం రాత్రి 7 గంటలకు ప్రారంభం కావాల్సిన ఈ మ్యాచ్ ఒక్క బంతి కూడా పడకుండానే నిలిచిపోయింది. మైదానం మొత్తం పొగతో కమ్మేయడంతో దృశ్యమానత పూర్తిగా తగ్గిపోయిందని అంపైర్లు స్పష్టం చేశారు. లక్నోలో వాయు నాణ్యత సూచీ 400 దాటి ప్రమాదకర స్థాయికి చేరింది. మ్యాచ్‌కు ముందు వార్మప్ సమయంలో భారత ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కాలుష్య ప్రభావం నుంచి రక్షణ కోసం మాస్క్ ధరించి కనిపించడం పరిస్థితి తీవ్రతను చాటింది. బీసీసీఐ దీనిని పొగమంచు కారణంగా పేర్కొన్నప్పటికీ, అది కాలుష్యంతో కూడిన పొగ అని అభిమానులు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు అంపైర్లు పలుమార్లు మైదానాన్ని పరిశీలించారు. పరిస్థితి మెరుగుపడకపోవడంతో చివరకు రాత్రి 9:30 గంటల సమయంలో మ్యాచ్‌ను అధికారికంగా రద్దు చేశారు. తీవ్ర చలిని లెక్కచేయకుండా స్టేడియానికి వచ్చిన ప్రేక్షకులు తీవ్ర నిరాశతో వెనుదిరిగారు. ఇదే సిరీస్‌లో ధర్మశాల, న్యూ చండీగఢ్‌లలో కూడా వాతావరణ సమస్యలు ఎదురవడం గమనార్హం. ధర్మశాలలో 10 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతల్లో ఆడటం చాలా కష్టమని స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి వ్యాఖ్యానించారు. శీతాకాలంలో ఉత్తరాది నగరాల్లో మ్యాచ్‌లను షెడ్యూల్ చేయడంపై బీసీసీఐకి ముందస్తు ప్రణాళిక లేకపోయిందని అభిమానులు, క్రికెట్ విశ్లేషకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ మ్యాచ్‌కు రిజర్వ్ డే లేకపోవడంతో ఇరు జట్లు అహ్మదాబాద్‌లో జరగనున్న ఐదో, చివరి టీ20 మ్యాచ్‌కు సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం సిరీస్‌లో భారత్ 2-1 ఆధిక్యంలో కొనసాగుతోంది.

## బ్రేకప్ తర్వాత ఆత్మవిశ్వాస లుక్..



ముంబై , డిసెంబర్ 18 , మనగళం : పలాశ్ ముచ్చల్‌తో వివాహం రద్దు చేసుకున్న తర్వాత భారత మహిళల క్రికెట్ జట్టు ఉపసారథి స్మృతి మంధాన తాజాగా కొత్త లుక్‌లో దర్శనమిచ్చారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న స్మృతి తెలుపు రంగు డిజైనర్ దుస్తుల్లో ఎంతో ఆత్మవిశ్వాసంగా కనిపించారు. సింపుల్ మేకప్, చిరునవ్వుతో ఆమె హాజరైన ఈ కార్యక్రమానికి సంబంధించిన చిత్రాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి. వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శనతో దేశవ్యాప్తంగా అభిమానుల ప్రశంసలు అందుకున్న స్మృతి, ఆ తర్వాత తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తలతో కూడా దృష్టిని ఆకర్షించారు. పలాశ్ ముచ్చల్‌తో వివాహం చేసుకోవాలన్న నిర్ణయాన్ని మధ్యలోనే రద్దు చేసుకోవడం అప్పట్లో పెద్ద చర్చకు దారి తీసింది. ఈ నిర్ణయం అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసినప్పటికీ, స్మృతి మాత్రం తన లక్ష్యాలపై స్పష్టతతో ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తోంది. బ్రేకప్ అనంతరం తాను పూర్తిగా క్రికెట్‌పైనే దృష్టి పెట్టినట్లు స్మృతి సన్నిహితుల వద్ద వెల్లడించినట్లు సమాచారం. క్రికెట్ తన తొలి ప్రేమ అని, మైదానంలో ప్రదర్శన ద్వారానే తాను సమాధానం ఇవ్వాలనుకుంటున్నానని ఆమె భావం వ్యక్తమైందని చెబుతున్నారు. ప్రస్తుతం డిసెంబర్ ఇరవై ఒకటి నుంచి ముప్పై వరకు స్వదేశంలో శ్రీలంకతో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ ఇరవై సిరీస్‌కు స్మృతి సిద్ధమవుతోంది. ఈ సిరీస్ కోసం ఆమె ప్రాక్టీస్‌ను కూడా ఇప్పటికే ప్రారంభించింది. కొత్త లుక్‌తో పాటు మానసికంగా మరింత బలంగా కనిపిస్తున్న స్మృతి మంధాన, మరోసారి తన ఆటతో అభిమానులను అలరించేందుకు సిద్ధంగా ఉందని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి.

## లాథమ్ - కాన్వే అద్భుత జోడీ..

వెల్లింగ్టన్ , డిసెంబర్ 18 ,మనగళం : న్యూజిలాండ్ క్రికెట్ చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం నమోదైంది. కివీస్ స్టార్ ఓపెనర్లు టామ్ లాథమ్, డెవాన్ కాన్వే కలిసి 95 ఏళ్లుగా చెక్కుచెదరని ఓపెనింగ్ భాగస్వామ్య రికార్డును బద్దలు కొట్టారు. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ చరిత్రలో తొలి వికెట్‌కు అత్యధిక పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పిన జోడీగా వీరిద్దరూ చరిత్రకెక్కారు. వెస్టిండీస్‌తో స్వదేశంలో జరుగుతున్న మూడో టెస్టు తొలి రోజే ఈ అరుదైన ఘనత సాధించారు. టాస్ గెలిచిన న్యూజిలాండ్ జట్టు బ్యాటింగ్ ఎంచుకోగా, ఓపెనర్లు లాథమ్, కాన్వే మొదటి నుంచే వెస్టిండీస్ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. ఇద్దరూ సహనంతో పాటు దూకుడైన ఆటతీరును కనబరిచారు. లాథమ్ 246 బంతుల్లో 137 పరుగులు చేయగా, ఇందులో 15 ఫోర్లు, ఒక సిక్సర్ ఉన్నాయి. అతడు 86.4 ఓవర్లో 323 పరుగుల వద్ద రోచ్ బౌలింగ్‌లో రోస్టన్ చేజ్‌కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. మరోవైపు కాన్వే తొలి రోజు ఆట ముగిసే సరికి 279 బంతుల్లో 178 పరుగులతో క్రీజులో నిలిచాడు. అతడి ఫామ్ చూస్తే రెండో రోజు డబుల్ సెంచరీ చేసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఇద్దరూ కలిసి తొలి వికెట్‌కు 520 బంతుల్లో ఏకంగా 323 పరుగులు జోడించారు. ఇది ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ చరిత్రలోనే అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం. ఇప్పటివరకు ఈ రికార్డు 2019లో భారత్ తరపున రోహిత్ శర్మ, మయాంక్ అగర్వాల్‌లు సౌతాఫ్రికాతో కలిసి నెలకొల్పిన 317 పరుగుల భాగస్వామ్యంగా ఉండేది. లాథమ్- కాన్వే జోడీ ఆ రికార్డును కూడా అధిగమించింది. అంతేకాదు, న్యూజిలాండ్ స్వదేశంలో టెస్టుల్లో అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని



నమోదు చేసిన జోడీగానూ వీరిద్దరూ నిలిచారు. ఇంతకుముందు ఈ రికార్డు 1930లో ఇంగ్లాండ్‌పై చార్లెస్ స్టెవర్ట్ డెంప్‌స్టర్, జాన్ ఎర్నెస్ట్ మిల్స్‌లు నెలకొల్పిన 276 పరుగుల భాగస్వామ్యంగా ఉంది. దాదాపు 95 ఏళ్ల తర్వాత ఆ రికార్డు కూడా చెరిగిపోయింది. న్యూజిలాండ్ టెస్ట్ చరిత్రలో ఓపెనింగ్ భాగస్వామ్యాల్లో 323 పరుగులు రెండో అత్యధికంగా నమోదవ్వగా, 1972లో వెస్టిండీస్‌పై గ్లెన్ టర్నర్, టెర్రీ జార్విస్‌లు చేసిన 387 పరుగుల భాగస్వామ్యం ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. మొత్తంగా తొలి రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ జట్టు 90 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 334 పరుగులు చేసింది. లాథమ్ - కాన్వే జోడీ ప్రదర్శనతో ఈ టెస్టుపై కివీస్ పూర్తి పట్టు సాధించినట్టే కనిపిస్తోంది.

## యాషెస్‌లో స్నికో మీటర్ గందరగోళం..

అడిలైడ్ , డిసెంబర్ 18 , మనగళం : యాషెస్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య అడిలైడ్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టు తొలి రోజు ఆటలో డీఆర్ఎస్‌కు సంబంధించిన స్నికో మీటర్ వివాదం తీవ్ర చర్చకు దారి తీసింది. ఆస్ట్రేలియా వికెట్‌కీపర్ అలెక్స్ క్యారీకి సంబంధించిన కీలక నిర్ణయంలో సాంకేతిక లోపం జరిగిందని అంతర్జాతీయ క్రికెట్ మండలి ఐసీసీ అధికారికంగా అంగీకరించింది. ఈ లోపం కారణంగా ఇంగ్లాండ్ జట్టు నష్టపోయిందని పేర్కొంటూ, వారు కోల్పోయిన రివ్యూను తిరిగి ఇచ్చినట్లు ఐసీసీ ప్రకటించింది. ఈ మ్యాచ్‌లో 63వ ఓవర్ సమయంలో జోష్ టంగ్ వేసిన బంతిని అలెక్స్ క్యారీ బ్యాట్‌తో ఆడినట్లు ఇంగ్లాండ్ ఫీల్డర్లు బలంగా అప్పీల్ చేశారు. వికెట్‌కీపర్ జేమీ స్మిత్ క్యాచ్ పట్టినప్పటికీ ఆన్‌ఫీల్డ్ అంపైర్ అప్పీల్‌ను తిరస్కరించాడు. దీంతో ఇంగ్లాండ్ డీఆర్ఎస్‌కు వెళ్లింది. స్నికో మీటర్‌లో స్పైక్ కనిపించినప్పటికీ, అది బంతి బ్యాట్‌ను దాటే క్షణానికి రెండు నుంచి



మూడు ఫ్రేమ్‌ల ముందే రావడంతో మూడవ అంపైర్ ఆస్ట్రేలియాకు అనుకూలంగా తీర్పు ఇచ్చాడు. ఇదే వివాదానికి కేంద్రబిందువుగా మారింది. ఆ సమయంలో అలెక్స్ క్యారీ 72 పరుగుల వద్ద ఉన్నాడు. ఈ నిర్ణయం తర్వాత అతడు శతకం పూర్తి చేయడంతో ఇంగ్లాండ్‌కు ఇది భారీ నష్టంగా మారింది. దీనిపై ఇంగ్లాండ్ క్యాంప్ నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. మ్యాచ్ అనంతరం ఇంగ్లాండ్ హెడ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్, టీమ్ మేనేజర్ వేన్ బెంట్లీ మ్యాచ్ రిఫరీ జెఫ్ క్రోవ్‌తో చర్చలు జరిపారు. ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు కూడా ఈ వ్యవహారంపై ఐసీసీని అధికారికంగా సంప్రదించింది. ఈ వివాదంపై స్పందించిన ఐసీసీ, స్నికో మీటర్ ఆడియో క్యాలిబ్రేషన్‌లో లోపం ఉన్నట్లు ప్రసార భాగస్వామి బీబీజీ స్పోర్ట్స్ అంగీకరించిందని వెల్లడించింది. భవిష్యత్తులో ఇలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఐసీసీ స్పష్టం చేసింది. యాషెస్ లాంటి ప్రతిష్ఠాత్మక సిరీస్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన క్రికెట్ ప్రపంచంలో మరోసారి డీఆర్ఎస్ విశ్వసనీయతపై చర్చను తెరపైకి తీసుకొచ్చింది.

## లియాన్ చేతిలో మెక్‌గ్రాత్ రికార్డు బ్రేక్..

అడిలైడ్ , డిసెంబర్ 18, మనగళం : ఆస్ట్రేలియా స్పిన్ మాంత్రికుడు నాథన్ లియాన్ మరో చారిత్రక ఘనతను సాధించాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న యాషెస్ సిరీస్‌లో భాగంగా అడిలైడ్ ఓవల్ వేదికగా జరిగిన మూడో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో లియాన్ గ్లెన్ మెక్‌గ్రాత్ పేరుతో ఉన్న అత్యధిక టెస్ట్ వికెట్ల రికార్డును బద్దలు కొట్టాడు. ఈ ఘట్టం క్రికెట్ అభిమానులకే కాదు, లైవ్ కామెంట్రీలో ఉన్న మెక్‌గ్రాత్‌కు కూడా ప్రత్యేక క్షణంగా మారింది.

ఈ మ్యాచ్‌కు ముందు 562 వికెట్లతో ఉన్న లియాన్, ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 10వ ఓవర్‌లో ఓలీ పోప్‌ను అవుట్ చేసి మెక్‌గ్రాత్ 563 వికెట్ల రికార్డును సమం చేశాడు. అదే ఓవర్ చివరి బంతికి బెన్ డకెట్‌ను క్లీన్ బౌల్డ్ చేసి 564వ వికెట్‌ను తన ఖాతాలో వేసుకుని ఆస్ట్రేలియా తరపున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా తరపున షేన్ వార్న్ 708 వికెట్లతో అగ్రస్థానంలో ఉండగా, లియాన్ రెండో స్థానానికి చేరుకున్నాడు. గ్లెన్ మెక్‌గ్రాత్ తన 14 సంవత్సరాల టెస్ట్ కెరీర్‌లో 124 మ్యాచ్‌లు ఆడి 563 వికెట్లు పడగొట్టాడు. అదే రికార్డును లియాన్ 141 టెస్ట్‌లు, 261 ఇన్నింగ్స్‌లలో అధిగమించాడు. ప్రపంచవ్యాప్తంగా టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో లియాన్ ప్రస్తుతం 6వ స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ రికార్డు బ్రేక్ అయిన క్షణం మరింత ప్రత్యేకంగా మారడానికి కారణం మెక్‌గ్రాత్ రియాక్షన్. లియాన్ వికెట్ తీసిన సమయంలో కామెంట్రీ బాక్స్‌లో ఉన్న మెక్‌గ్రాత్ సరదాగా నటిస్తూ పక్కనే ఉన్న కుర్చీని ఎత్తి విసిరేయబోతున్నట్లుగా చేసిన హావభావాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తన రికార్డు ఒక స్పిన్నర్ చేతిలో పోవడాన్ని చిరునవ్వుతో స్వీకరిస్తూ లియాన్‌ను అభినందించడం అభిమానులను మరింత ఆకట్టుకుంది. లియాన్ కెరీర్‌లో మరో ఆసక్తికర విషయం



ఏమిటంటే, అతడు క్రికెట్ ఆడే ముందు ఇదే అడిలైడ్ ఓవల్ మైదానంలో పిచ్ క్యూరేటర్‌గా పనిచేశాడు. అదే మైదానంలో ఇప్పుడు ఆస్ట్రేలియా లెజెండ్ రికార్డును బ్రేక్ చేయడం ఒక సినిమా కథలా ఉందని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. 38 ఏళ్ల వయసులోనూ లియాన్ ప్రదర్శిస్తున్న పట్టుదల చూస్తే, రాబోయే రోజుల్లో మరిన్ని అరుదైన రికార్డులు అతని ఖాతాలో చేరడం ఖాయమనే నమ్మకం క్రికెట్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## కేకేఆర్‌తో బాద్‌షా సూపర్ సంపాదన..

ముంబై , డిసెంబర్ 18 , మనగళం : భారతదేశంలో క్రికెట్ అంటే కేవలం ఆట మాత్రమే కాదు, అది వేల కోట్ల వ్యాపారం. ఈ వ్యాపారంలో అత్యంత తెలివిగా పెట్టుబడి పెట్టి భారీ లాభాలు అందుకుంటున్నవారిలో బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ ముందువరుసలో ఉన్నాడు. సినిమాల్లో హిట్లు, ఫ్లాపులు ఎలా ఉన్నా.. ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ యజమానిగా ఆయన సంపాదన చూస్తే ఎవరికైనా మైండ్ బ్లాక్ కావాల్సిందే. కేకేఆర్‌కు వచ్చే ఆదాయం ప్రధానంగా బీసీసీఐ రెవెన్యూ షేర్, మీడియా హక్కులు, సెంట్రల్ స్పాన్సర్‌షిప్‌లు, జట్టు జెర్సీపై ఉన్న బ్రాండ్ ఒప్పందాలు, టికెట్ అమ్మకాలు, ప్రైజ్ మనీ ద్వారా వస్తోంది. ఒక్కో ఐపీఎల్ సీజన్‌లో కేకేఆర్‌కు సుమారు రూ.250 నుంచి రూ.270 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అంచనాలు చెబుతున్నాయి. ఇందులో ఆటగాళ్ల జీతాలు, జట్టు నిర్వహణ, ప్రయాణాలు వంటి ఖర్చులకు దాదాపు రూ.100 కోట్లు ఖర్చవుతాయి. అన్ని ఖర్చులు పోను చూస్తే, ఒక్కో సీజన్‌కు కేకేఆర్‌కు రూ.150 నుంచి రూ.170 కోట్ల వరకు నికర లాభం వస్తుందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇందులో షారూఖ్ ఖాన్‌కు ఉన్న వాటా సుమారు 55 శాతం. ఈ లెక్కన కేవలం ఐపీఎల్ ద్వారా మాత్రమే ఆయనకు ఏడాదికి సుమారు రూ.80 కోట్ల వరకు వ్యక్తిగత లాభం వస్తోందని అంచనా. ఐపీఎల్ విలువ పెరుగుతున్న కొద్దీ కేకేఆర్ జట్టు బ్రాండ్ విలువ కూడా భారీగా పెరిగింది. హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2025 ప్రకారం షారూఖ్ ఖాన్ నికర ఆస్తి విలువ సుమారు రూ.12,490 కోట్లు. గత ఏడాదిలోనే ఆయన ఆస్తి సుమారు రూ.5,000 కోట్ల వరకు పెరగడం గమనార్హం. ఇందులో కేకేఆర్ సాధించిన విజయాలు, ముఖ్యంగా 2024 ఐపీఎల్ టైటిల్ కీలక పాత్ర పోషించాయి.



ఐపీఎల్ 2026 కోసం కూడా కేకేఆర్ భారీ ప్లానింగ్‌తో ముందుకెళ్తోంది. కామెరూన్ గ్రీన్‌ను రూ.25.20 కోట్లకు కొనుగోలు చేయడం వంటి నిర్ణయాలు జట్టును మరింత బలోపేతం చేశాయి. జట్టు విజయవంతమైతే, బాద్‌షా క్రికెట్ రంగంలో సంపాదించే లాభాలు సినిమాల బాక్సాఫీస్ రికార్డులను మించి పోవడం ఖాయమనే మాట వినిపిస్తోంది.

# మర్యాదపూర్వక భేటీ



(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్రతో ప్రతిభ అకాడమి కోచింగ్ సెంటర్ అధినేత డాక్టర్ అరుణాచల్ రెడ్డి భేటీ అయ్యారు. నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్ లో ఉన్న హీరా ఇన్ సర్వీస్ అపార్ట్ మెంట్స్ కార్యాలయంలో ఈ మర్యాదపూర్వక భేటీ జరిగింది. ఈ సందర్భంగా పలు సామాజిక అంశాలపై వారు చర్చించారు. కార్యక్రమంలో సుమన్ టీవీ వైస్ ప్రెసిడెంట్ మధుసూదన్ రావు, కర్నూలు ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్ కిరణ్ కుమార్, వీడియో ఎడిటర్ అమీన్ తదితరులున్నారు.

# హక్కులు, బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలి

**- ఏవైనా సమస్యలు ఎదురైతే వినియోగదారుల ఫోరమ్‌లను ఆశ్రయించాలి - జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**




మనగళం, కర్నూలు కలెక్టరేట్ : వినియోగదారులు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. గురువారం జాతీయ వినియోగదారుల దినోత్సవం-2025 సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహించబడుతున్న వేడుకలలో భాగంగా గాయత్రి ఎస్టేట్‌లో ఉన్న గాయత్రి జూనియర్ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు చేపట్టిన అవగాహన ర్యాలీని జేసీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 24 వ తేదీన జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారులను చైతన్య పరిచేందుకు వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు కళాశాలలో, పాఠశాలలో తదితర ప్రదేశాలలో వినియోగదారుల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, కొనుగోలు చేసే ప్రతి వస్తువు, సేవకు సంబంధించిన బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. మోసపూరిత ప్రకటనలు, అధిక ధరలు, నాణ్యత లేని వస్తువులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వినియోగదారులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వినియోగదారుల ఫోరమ్‌లను ఆశ్రయించాలని జాయింట్ కలెక్టర్ ప్రజలను కోరారు. కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల ఫోరం న్యాయమూర్తులు కిషోర్ కుమార్, నారాయణరెడ్డి, కౌసర్ బేగం, డిఎస్‌ఓ రాజా రఘువీర్, వినియోగదారుల ఫోరం సెక్రెటరీ శివ మోహన్ రెడ్డి, వినియోగదారుల అసోసియేషన్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఫూట్ బాల్ కు అఫన్, జ్యోతిస్వరూప్ ఎంపిక



మనగళం, కర్నూలు సిటీ: ఖలో ఇండియా ఫూట్ బాల్ పోటీలకు రిట్జ్ పాఠశాల కు చెందిన అఫన్, జ్యోతిస్వరూప్ ఎంపికయ్యారు. గత నెలలో జరిగిన అండర్ 13 లో ఇండియన్ ఖేల్ ఫుట్బాల్ జిల్లా స్థాయి పోటీల్లో చక్కటి ప్రతిభను కనపరిచిన వీరు ఈనెల బెంగళూరు లో జరిగే సౌత్ జోన్ ఇండియా ఫుట్బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు పాఠశాలలో జరిగిన అభినందన సభలో సీఈవో గోపీనాథ్ మాట్లాడారు. మా పాఠశాలకు చెందిన విద్యార్థులు ఫుట్బాల్ పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషకరమన్నారు. అదేవిధంగా సౌత్ జోన్ పోటీల్లో కూడా చక్కటి ప్రతిభను కనబరిచి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాల ఈ ఓ సౌమ్య గోపీనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలను అలవర్చుకోవడం వలన భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపాల్ రాజ్ కమల్, హెచ్ ఓ డి నాగేంద్ర, శ్రీనివాస్,కోచ్ బ్రహ్మకుమార్ పాల్గొన్నారు.

# బాధిత రైతులను ఆదుకోండి



మనగళం, కర్నూలు సిటీ: నకిలీ విత్తనాల మూలంగా తీవంగా నష్టపోయిన బాధిత రైతులను ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఎన్ ఈరన్న, జిల్లా బీజేపీ అధ్యక్షుడు రామకృష్ణ,జోనల్ ఇంచార్జి తిమ్మారెడ్డి,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు గద్వాల రవి నాయుడు, వెంటటేష్ రెడ్డి డిమాండ్ చేశారు. గోనెగండ్ల మండలంలో కావేరి కంపెనీ నుంచి కొనుగోలు చేసిన మొక్కజొన్న విత్తనాలు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. నకలీ విత్తనాలు అందజేశారని రైతులు వాపోయారు. దీంతో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఎన్ ఈరన్న, జిల్లా బీజేపీ అధ్యక్షుడు రామకృష్ణ,జోనల్ ఇంచార్జి తిమ్మారెడ్డి,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు గద్వాల రవి నాయుడు, వెంటటేష్ రెడ్డి తదితర నాయకులు బాధిత రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. పంట ఏ మాత్రం లేకపోవడంతో నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. సమస్యను కలెక్టర్ కు బీజేపీ నాయకులు వివరించారు. రైతులు సుమారుగా 100 ఎకరాల్లో తమ పంటను తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. బాధిత రైతులకు నష్టపరిహారం అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా నకిలీ విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు బాధిత రైతులకు న్యాయం చేయకుంటే రైతాంగంతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని బీజేపీ నాయకులు హెచ్చరించారు.

# ఉపాధి చట్టం రక్షణకు ఉద్యమించాలి

**- ఈ నెల 20న గ్రామ, మండల కేంద్రంలో నిరసనలు అ- రైతు కూలీలు, రైతులు తరలిరావాలి - ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల పిలు**




మనగళం, కర్నూలు సిటీ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని, రక్షించుకునేందుకు వ్యవసాయ కూలీలు, రైతులు ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి నారాయణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ, సీఐటీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు 20వ తేదీన గ్రామ, మండల కేంద్రాలలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాలకు ప్రతిఒక్కరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. నగరంలోని కార్మిక కర్షక భవనంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశం వారు మాట్లాడారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని, జి రామ్ జి అని పేరు మారుస్తూ చట్టాన్ని పథకంగా మార్పు చేసి నిధులు తగ్గించి నిర్మిర్యానికి కుట్ర చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాన్ని ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. పేదవాడికి పట్టెడన్నం పెట్టే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పథకం గా మార్పు చేసి వారికి కేటాయించిన నిధుల్లో 60 శాతం కేంద్ర ప్రభుత్వం 40శాతం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయాలని, అలాగే చట్టాన్ని పథకం గా మార్పు చేసి కాలక్రమంగా ఉపాధి హామీ పథకాన్ని పేదలకు దూరం చేయాలని ఒక దుర్బుద్ధి తో కేంద్ర ప్రభుత్వం చేసిందని ఆరోపించారు. ఈ మేరకు పార్లమెంట్లో అడ్డగోలుగా ఆమోదం తీసుకొని పేదలకు ఉపాధి దూరం చేసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. మన రాష్ట్రంలో ఈ ఉపాధి హామీకి ప్రతి ఏడాది రూ. 4,000 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుంది, అయినా నిస్సిగ్గుగా పార్లమెంట్లో అధికార ప్రతిపక్ష ఎంపీలు ఆమోదానికి ఓటు వేయడం సిగ్గుచేటని విమర్శించారు. కర్నూలు జిల్లాలో నిత్యం కరువు కాటకాలతో అల్లాడుతున్నారు. ఏటా 10 లక్షల మంది సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్నారు. వలసల నివారణ కోసం తెచ్చిన ఈ చట్టాన్ని రూపుమాపి నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే నోరు మెద పని దౌర్భాగ్య పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు. గ్రామీణ పేదలకు, రైతులకు, కార్మికులకు, వరం లా ఉండే ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుంటామని,

# నిత్యావసర సరుకులు సక్రమంగా నిల్వ చేయాలి







- గోదామును తనిఖీ చేసిన జేసీ

మనగళం, కర్నూలు సిటీ : జిల్లా ప్రజలకు సరఫరా అవుతున్న నిత్యావసర వస్తువుల నిల్వలు సక్రమంగా ఉండేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. గురువారం కర్నూలు నగరంలోని చాణిక్యపురి కాలనీలోని పౌరసరఫరాల ఎం ఎల్ ఎస్ పాయింట్ గోదామును జేసీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ స్టాక్ రిజిస్టర్లు, ఇన్‌వర్డ్%-%అవుట్‌వర్డ్ వివరాలు, నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. గోదాములో నిల్వ ఉన్న ధాన్యం, నిత్యావసర సరుకుల భద్రత, నాణ్యత, నిల్వ విధానాలపై గోడౌన్ ఇన్‌చార్జితో చర్చించారు. గోడౌన్ ఆవరణ పరిశుభ్రత, శానిటేషన్ పరిస్థితులు మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని సూచించారు. గోదాములోని చిన్న చిన్న మరమ్మతులు తక్షణమే చేపట్టాలని సూచించారు. అదేవిధంగా స్టాక్ రిజిస్టర్లు రోజువారీగా అప్డేట్ చేయాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరుకుల నిల్వలు, పంపిణీ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని సూచించారు. ఎటువంటి లోపాలు, వ్యత్యాసాలు తలెత్తకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని గోడౌన్ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ నాగమణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP. Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.